News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK
చంద్రకాంత్
NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :304 | ఖమ్మం | గురువారం,డిసెంబర్ 14, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం ఆలోచించండి

## సంబంధిత అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



సీకే న్యూస్ హైదరాబాద్ :రాష్ట్రంలో భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారా నికై తగు మార్గదర్శకాలను ప్రతిపాదించేందుకుగాను ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ధరణి పనితీరు, భూ సంబంధిత అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు డా. బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి శ్రీ దామోదర రాజ నర్సింహ, రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిట్టల్, తదితర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం శ్రీ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో వేసిన శ్రీ కోనేరు రంగారావు కమిటీ మాదిరిగానే ఈ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా ఈ కమిటీ ప్రతిపాదనలను సూచించాలన్నారు. ఈ కమిటీలో మంత్రులతోపాటు రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు, రైతు ప్రతినిధులు, భూ సంబంధిత చట్టాల్లో నిష్ణాతులు సభ్యులుగా ఉండాలన్నారు. ధరణి ప్రారంభం నుండి ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలపై సవివర నివేదిక అందచేయాలని ముఖ్యమంత్రి సీఎస్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎంఓ అధికారులు శ్రీ శివధర్ రెడ్డి, శ్రీ శేషాద్రి, శ్రీ షా-నవాజ్ ఖాసీంలు పాల్గొనగా, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రైతు ప్రతినిధులు శ్రీ కోదండ రెడ్డి, శ్రీ వేం నరేందర్ రెడ్డి, శ్రీ సంపత్ కుమార్, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.



# భద్రత భగ్నం

- సభలో వ్యాపించిన పసుపు రంగు పొగ
- లోక్‌సభలో స్మోక్‌క్యాన్లతో ఆగంతకుల దాడి
- సందర్శకుల గ్యాలరీ నుంచి సభలోకి దూకిన ఇద్దరు
- నిరంకుశత్వం నశించాలి అంటూ నినాదాలు
- స్మోక్‌క్యాన్లను తెరవటంతో పసుపు రంగు పొగ వ్యాప్తి
- హఠాత్ పరిణామంతో దిగ్భ్రాంతికి గురైన సభ్యులు
- దుండగులను పట్టుకొని చితకబాదిన కొందరు
- ఎంపీలు, భద్రతా సిబ్బంది.. పోలీసులకు అప్పగింత
- బయట స్మోక్‌క్యాన్లతో మరో ఇద్దరి 'నిరసన'.. అరెస్టు
- ఇదంతా రికార్డు చేస్తున్న మరో ఇద్దరి అరెస్టు
- ఘటనపై దర్యాప్తు జరుగుతోందన్న స్పీకర్ ఓం బిర్లా
- 2001లో పార్లమెంటుపై దాడి జరిగిన రోజే మళ్లీ ఘటన

వివరాలు 2లో..



# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ ఫోన్!

## కేంద్ర ప్రభుత్వ ముఖ్యులతో సమావేశం ఏర్పాటుకు చొరవ చూపాలని విజ్ఞప్తి

సీకే న్యూస్ హైదరాబాద్ : కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఫోన్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అంశాలపై పరస్పర సహకారం ఉండాలని సీఎం అన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని కిషన్‌రెడ్డిని కోరారు. మరోవైపు బుధవారం కూడా సీఎం సచివాలయంలో పలు శాఖలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా ధరణి, మెట్రో రైల్ తదితరాలపై క్షుణ్ణంగా సమీక్ష జరిపారు. మధ్యాహ్నం సమయంలో స్పీకర్ నామినేషన్ ప్రక్రియ కోసం అసెంబ్లీకి వెళ్లారు. కాగా, గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. శాసనసభ స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాత అసెంబ్లీ వాయిదా అనంతరం అసెంబ్లీలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది.

# తాట తీస్తాం..

## డ్రగ్స్ పై టాలీవుడ్ ను హెచ్చరించిన హైదరాబాద్ కొత్త కమిషనర్

- సినీ పెద్దలు సహకరించాలి.. త్వరలోనే వారితో సమావేశం
- డ్రగ్స్ ఫ్రీ నగరంగా హైదరాబాద్‌ను మార్చుతాం
- ఫ్రెండ్లీ పోలీసింగ్ అవహేళనకు గురైంది
- బాధితుల పట్లే ఫ్రెండ్లీ.. నేరగాళ్ల పట్ల కాదు
- మహిళా భద్రతకు ప్రాధాన్యం: కొత్తకోటశ్రీనివాస్
- హైదరాబాద్ సీపీగా బాధ్యతల స్వీకరణ
- శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: మహంతి
- సైబరాబాద్ సీపీగా బాధ్యతల స్వీకరణ
- నేర నియంత్రణకు ప్రాధాన్యం: సుధీర్ బాబు
- రాచకొండ సీపీగా బాధ్యతల స్వీకరణ



సీకే న్యూస్ హైదరాబాద్ : "డ్రగ్స్ ముఠాలు వెంటనే నగరం నుంచి వెళ్లిపోవాలి. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటాం. సినిమా ఇండస్ట్రీలో కొంతమంది డ్రగ్స్ తీసుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ కొంతమంది కారణం గా మొత్తంగా ఇండస్ట్రీకి చెడ్డపేరు వస్తోంది. ఈ విషయంలో పోలీసులకు ఇండస్ట్రీ పెద్దలు సహకరించాలి. త్వరలోనే సినిమా పెద్దలతో సమావేశం నిర్వహిస్తాం. డ్రగ్స్ తీసుకునేవారి గురించి మాకెందుకులే అని వారు అనుకోవద్దు" అని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శ్రీనివాస్ రెడ్డికి పాత సీపీ సందీప్ శాండిల్య పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. నగరాన్ని, రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహితంగా మార్చాలని, డ్రగ్స్ మహమ్మారిపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల

వివరాలు 2లో..

# ప్రజల సొమ్మును అప్పనంగా పంచిపెట్టబోం

- రైతుబంధుపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ట్యాక్స్ కట్టేవారికి రైతుబంధు ఇవ్వడం సమంజసం కాదన్న కాంగ్రెస్ నేత
- వందలు, వేల ఎకరాలు ఉన్న వారికి ఇవ్వబోమని వ్యాఖ్య



సీకే న్యూస్ హైదరాబాద్ :ఆదాయపు పన్ను కట్టే వారికి, వందలు వేల ఎకరాలు ఉన్న వారికి రైతుబంధు ఇవ్వడం సమంజసం కాదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రైతుబంధు కింద ఇచ్చే సొమ్ము ప్రజల కష్టార్జితమని చెప్పారు.

వివరాలు 2లో..

# మాజీ మంత్రి మల్లారెడ్డిపై చీటింగ్ కేసు

- తమ భూమిని ఆక్రమించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన గిరిజనులు
- 47 ఎకరాల భూమిని రాత్రికి రాత్రే రిజిస్ట్రేష్ చేసుకున్నట్లు ఆరోపణ
- నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు

వివరాలు 2లో..



# బీఆర్ఎస్ ఓటమి తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే

సీకే న్యూస్ హైదరాబాద్ : నాలుగు రోజులు ఆగితే పాలేందో.. నీళ్లేందో అర్థం అయితదని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి హరీశ్ రావు సెటైర్?వేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. 'ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్లోబల్ ప్రచారం చేసింది. వాళ్ల స్కాంలు అందరికీ తెలుసు. అసెంబ్లీ

వివరాలు 2లో..



# ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు చేస్తున్నారు

- బీఆర్ఎస్, బీజేపీ నేతలకు బుద్ధి, జ్ఞానం ఉందా?
- కడియం, రాజాసింగ్ జ్యోతిష్యం చదివారా?
- ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యలేమిటి?
- ఇలాంటివి కాంగ్రెస్ సర్కార్ ఉపేక్షించబోదు
- బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసింది: పొన్నం



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటూ బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని, వారి మాటలు ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసేలా ఉన్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని.. బీఆర్ఎస్, బీజేపీ నేతలు మాత్రం సభ్యసమాజం అసహ్యించుకునేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వారం రోజులు కూడా కాలేదని.. అయితే సర్కారు ఎక్కువ కాలం కొనసాగదంటూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్, బీఆర్ఎస్

వివరాలు 2లో..

# తాట తీస్తాం..

- మొదటి పేజి తరువాయి

సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని అంతం చేయాల్సిందేనని.. పబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. డబ్బుకోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.

### ఫ్రెండ్లీ పోలీసింగ్ అవహేళనకు గురైంది

ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది అవహేళనకు గురైందని, కొంతమంది సిబ్బంది దాన్ని తప్పుగా అర్థం చేసుకొని.. నేరస్థుల విషయంలోనూ స్నేహపూర్వకంగా ఉన్నారని కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపై అలా జరగదని.. బాధితులతో మాత్రమే పోలీస్ సిబ్బంది ఫ్రెండ్లీగా ఉంటారని, నేరస్థుల పట్ల కఠినంగా ఉంటారని స్పష్టం చేశారు. గతంలో ఒత్తిళ్లకు తలొగ్గి తప్పుదోవ పట్టించి నీరుగార్చిన కేసులను బయటకు తీస్తామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిటీగా, విశ్వనగరంగా రూపుదిద్దుకుంటోందని, నగరంలో ట్రాఫిక్ సమస్య, గ్యాంబ్లింగ్, డ్రగ్స్ రూపంలో సవాళ్లను అ?ధిగమించాల్సి ఉందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే మీడియా పోలీసు వ్యవస్థలో తప్పొప్పులను బయటపెడుతూ సిబ్బందిని కార్యోన్ముఖులను చేయాలని అభిలషించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. నగరంలో ఇప్పటికే షీటీమ్స్ బాగా పనిచేస్తున్నాయని.. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక సైబరాబాద్ నూతన సీపీగా అవినాశ్ మహంతి కూడా బాధ్యతలు స్వీకరించారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. సమస్యలతో వచ్చే ప్రజలకు పూర్తి సహాయ సహకారాలు అందించి వారికి న్యాయం కలిగేలా చూడటమే పోలీసుల బాధ్యత అన్నారు. కాగా నేరనియంత్రణ, మహిళా భద్రత, ట్రాఫిక్ సమస్యల తీర్చడానికి అధిక ప్రాధాన్యమిస్తామని రాచకొండ కొత్త కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. నేర నియంత్రణలో అత్యా?ధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామని తెలిపారు. సీపీగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

# భద్రత భగ్నం

న్యూఢిల్లీ, : ప్రధానమంత్రి నరేంద్రమోదీ అట్టహాసంగా నిర్మించిన కొత్త పార్లమెంటు భవనం భద్రతను ప్రశ్నార్థకం చేసే సంచలన ఘటన బుధవారం చోటు చేసుకుంది. లోక్‌సభలో జీరో అవర్ నడుస్తుండగా మధ్యాహ్నం ఒంటి గంటకు ఇద్దరు యువకులు సందర్శకుల గ్యాలరీ నుంచి హఠాత్తుగా సభలోకి దూకారు. నినాదాలిస్తూ.. తమ వెంట తెచ్చుకున్న స్మోక్ క్యాన్లను (పొగను వెలువరించే డబ్బాలు) తెరిచారు. వాటిలోంచి పసుపు పచ్చని పొగ వెలువడి సభ లోపల వ్యాపించింది. హఠాత్తుగా జరిగిన ఈ ఘటనతో ఎంపీలందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. తేరుకున్న కొందరు ఎంపీలు, భద్రతాసిబ్బంది ఆగంతకులను పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో పార్లమెంటు బయట ట్రాన్స్‌పోర్ట్ భవన్ వద్ద మరో ఇద్దరు వ్యక్తులు (వారిలో ఒకరు మహిళ) ఇటువంటి పనికే పాల్పడ్డారు. 'దేశంలో నిరంకుశత్వం నశించాలి', 'జైం భీం.. జై భారత్', 'భారత్ మాతా కీ జై' అని నినాదాలిస్తూ తమ వద్ద ఉన్న క్యాన్‌లను తెరిచి, పసుపు రంగు పొగను విడుదల చేశారు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. లోక్‌సభలో కలకలం సృష్టించిన ఇద్దరిలో ఒక వ్యక్తి పేరు సాగర్ శర్మ అని, అతడు లఖ్‌నవూకు చెందినవాడని, మరో వ్యక్తి మనోరంజన్ కర్ణాటకలోని మైసూర్ నుంచి వచ్చాడని తేలింది. ఇక.. పార్లమెంటు ఆవరణలో గందరగోళం సృష్టించిన వారిలో ఒకరిని హరియాణాలోని హిస్సార్‌కు చెందిన 42 ఏళ్ల వయసున్న మహిళ నీలమ్ దేవిగా, మరొకరిని మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన 25 ఏళ్ల అమోల్ ధన్‌రాజ్ షిండేగా గుర్తించారు. పోలీసులు తీసుకెళ్తున్న సమయంలో నీలమ్ విలేకర్లతో మాట్లాడుతూ, 'నా పేరు నీలమ్. కేంద్ర ప్రభుత్వం మా మీద తీవ్ర అణచివేతకు పాల్పడుతోంది. మా హక్కుల కోసం గొంతెత్తినప్పు డు మమ్మల్ని కొట్టి జైళ్లలో పడేస్తున్నారు. మాకు ఏ సంస్థతోనూ సంబంధం లేదు. మేం విద్యార్థులం, నిరుద్యోగులం. మా తల్లిదండ్రులు కూలీలు. దేశంలో నిరంకుశత్వం నశించాలి' అని చెప్పారు. అమోల్ ధన్‌రాజ్ షిండే తల్లిదండ్రులు కూలి పని చేస్తారని, అతడు ఆర్మీ, పోలీసు ఉద్యోగాలకు ప్రయత్నించినట్లు సమాచారం. కాగా, ఈ నలుగురితోపాటు ట్రాన్స్‌పోర్ట్ భవన్ వద్ద నిందితుల చర్యలను రికార్డు చేస్తున్న లలిత్ ఝా అనే అయిదో వ్యక్తిని కూడా పోలీసులు ఆలస్యంగా అరెస్టు చేశారు. మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారని, అతడి పేరు విక్రమ్ అని తెలిసింది. వీరందరినీ భగత్‌సింగ్ ఫ్యాన్ క్లబ్ సభ్యులుగా అధికారులు గుర్తించారు. సోషల్ మీడియా ద్వారా వీరు మిత్రులయ్యారని, గురుగావ్‌లో లలిత్ ఝా నివాసంలో వీరంతా బస చేశారని చెప్పారు.

### బాంబులతో వస్తే పరిస్థితి ఏమిటి?

లోక్‌సభలో కలకలం రేపిన ఇద్దరు దుండగులను తాము కదలకుండా పట్టుకున్న సమయంలో వారిలో ఒకడు.. 'నేను దేశభక్తుడిని. ఇక్కడికి నిరసన తెలపటానికి వచ్చాను. నిరంకుశత్వం నశించాలి' అన్నాడని కొందరు ఎంపీలు వెల్లడించారు. ఆ దుండగులు స్మోక్ క్యాన్లను బూట్లలో దాచిపెట్టుకొని లోపలికి వచ్చారని జేడీయూ ఎంపీ రామ్‌ప్రీత్ మండల్ తెలిపారు. తృణమూల్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ మాట్లాడుతూ, 'దుండగుడి వద్ద బాంబో, తుపాకో ఉంటో పరిస్థితి ఏమిటి? చాలా తీవ్రమైన భద్రతా వైఫల్యం ఇది' అని ఆందోళన వ్యక్తం చేశారు. దుండగులు విడుదల చేసిన గ్యాస్.. విషవాయువు అయితే పరిస్థితి ఘోరంగా ఉండేదని, ఇది పూర్తి భద్రతా వైఫల్యమని కాంగ్రెస్ ఎంపీ కార్తి చిదంబరం పేర్కొన్నారు. పార్లమెంటులో భద్రతా వైఫల్యం చోటు చేసుకున్న సమయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా అక్కడ లేరు. రాహుల్ గాంధీ లోక్‌సభలోనే ఉన్నారు.

### 2001లో సరిగ్గా ఇదే రోజు..

లోక్‌సభలో ఘటన నేపథ్యంలో ఢిల్లీ పోలీసు యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్, సీఆర్‌పీఎఫ్ డీజీ, ఫోరెన్సిక్, ఇంటలిజెన్స్ సిబ్బంది పార్లమెంట్‌కు చేరుకున్నారు. జరిగిన ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయాల్సిందిగా స్పీకర్ కేంద్ర హోంశాఖ కార్యదర్శికి లేఖ రాశారు. ఈ మేరకు సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ అనీశ్ దయాళ్ సింగ్ నేతృత్వంలో దర్యాప్తు సంఘాన్ని నియమిస్తున్నట్లుగా కేంద్ర హోంశాఖ ప్రకటించింది. 2001లో పార్లమెంటుపై లష్కర్ ఏ తోయిబా, జైషే మహమ్మద్ ఉగ్రవాదులు దాడులు జరిపిన22 ఏళ్ల తర్వాత సరిగ్గా అదే రోజు మళ్లీ పార్లమెంటులో కలకలం రేగటంపై అనేక కోణాల్లో చర్చ జరుగుతోంది. కాగా, లోక్‌సభ ఘటనతో కొత్త పార్లమెంటు భద్రతా ఏర్పాట్లలో లోపాలు వెలుగులోకి వస్తున్నాయి. మొత్తం 301 మంది భద్రతా సిబ్బంది ఉండాల్సి ఉండగా..176 మంది మాత్రమే నియమితులయ్యారని, 125 ఖాళీలున్నాయని తెలిసింది. అలాగే, సందర్శకుల గ్యాలరీలోకి అనుమతించిన వ్యక్తులను నిర్ణీత సమయం వరకే అక్కడ ఉండనిస్తారని, ఆ తర్వాత అక్కడి నుంచి పంపించివేస్తారని, కానీ, భద్రతా సిబ్బంది కొరతతో ఇది కూడా సరిగా జరగటం లేదని తెలిసింది.

### ఖలిస్థానీ పన్నూ హెచ్చరికతో సంబంధం లేదు

ఘటన జరిగిన సమయంలో స్పీకర్ చెయిర్‌లో ఉన్న బీజేపీ ఎంపీ రాజేంద్ర అగర్వాల్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. సభ ప్రారంభమైన తర్వాత స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ.. ప్రాథమిక సమాచారం ప్రకారం లోక్‌సభలో ఘటనకు, ఖలిస్థానీ తీవ్రవాది పన్నూ హెచ్చరికలకు సంబంధం లేదని తెలుస్తోందన్నారు. నిందితులు ప్రమాదకర వ్యక్తులు కారని తేలిందని చెప్పారు. ఇది ఉగ్ర దాడి కాదని ఎలా అనగలరని, అసలు వారు స్మోక్ క్యాన్లతో పార్లమెంటులోకి ఎలా ప్రవేశించగలిగారని కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి ప్రశ్నించారు. కాగా, జరిగిన ఘటనపై స్పీకర్ ఓం బిర్లా అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై విపక్ష సభ్యులు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు.

### నిందితుల నేపథ్యం

సాగర్ శర్మ: లఖ్‌నవూలోని ఆలంబాగ్‌కు చెందినవాడు. జీవనోపాధి కోసం ఈ-రిక్షా నడుపుతున్నాడు. తండ్రి కార్పెంటర్‌గా పని చేస్తున్నారు. ఢిల్లీలో ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొనటానికి వెళ్తున్నానని రెండ్రోజుల కింద లఖ్‌నవూ నుంచి సాగర్ శర్మ బయల్దేరాడని అతడి సోదరి చెప్పారు.

# తెలంగాణ శాసన సభ స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**నేడు బాధ్యతల స్వీకరణ**

**అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన అధికార, విపక్షాలు**

**నామినేషన్ దాఖలులో పాల్గొన్న సీఎం, మంత్రులు**

**ఎంపీటీసీ నుంచి శాసనసభ అధిపతి వరకు..**

**గడ్డం ప్రసాద్‌కుమార్ 21 ఏళ్ల రాజకీయ ప్రస్థానం**

**సీఎం, స్పీకర్ ఇద్దరూ వికారాబాద్ జిల్లా నుంచే**



**హైదరాబాద్, :** తెలంగాణ శాసనసభకు తొలిసారి దళిత నేత సభాపతి కానున్నారు. మాజీ మంత్రి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం కానుంది. వాస్తవానికి అధికార పక్షం నిర్ణయించిన స్పీకర్ అభ్యర్థే ఏకగ్రీవంగా ఎన్నికవడం సంప్రదాయంగా వస్తోంది. దాన్ని అనుసరించి ప్రతిపక్ష బీఆర్ఎస్, మజ్లిస్, సీపీఐ ప్రసాద్ కుమార్‌కు మద్దతు ప్రకటించాయి. అధికార కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అభ్యర్థిగా ప్రసాద్ కుమార్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుసేన్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించారు. వారి సమక్షంలోనే ప్రసాద్ కుమార్ తన నామినేషన్‌ను అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గడువు ముగిసే సమయానికి (సాయంత్రం 5 గంటలు) ప్రసాద్‌కుమార్ నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఆయన ఏకగ్రీవ ఎన్నిక ఖరారైంది. షెడ్యూల్ ప్రకారం ఎన్నిక గురువారం కావడంతో అదే రోజున ప్రసాద్ కుమార్ ఎన్నికను లాంఛనంగా ప్రకటించనున్నారు. సీఎం హోదాలో సీఎల్పీ కార్యాలయానికి వచ్చిన రేవంత్... ప్రసాద్ కుమార్‌కు శాలువా కప్పి సత్కరించారు. అక్కడి నుంచి సీఎల్పీ కార్యాలయం ప్రధాన ద్వారం వద్దకు రేవంత్, భట్టి, శ్రీధర్‌బాబు, రాజనర్సింహ తదితరులు చేరుకున్నారు. కేటీఆర్, కూనంనేని వారికి జత కలవగా... అందరూ కలిసి అసెంబ్లీ కార్యదర్శి ఛాంబర్‌కు వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ తొలి స్పీకర్ బీసీ సామాజిక వర్గానికి చెందిన మధుసూధనాచారి కాగా.. మలి స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. ఉమ్మడి రాష్ట్రంలో దళిత సామాజిక వర్గం నుంచి ప్రతిభా భారతి (1999-2004) ఒక్కరే స్పీకర్‌గా వ్యవహరించారు. ఇన్నేళ్ల తర్వాత దళిత సామాజిక వర్గానికి స్పీకర్ పదవి దక్కింది.

### సీఎంకు గుత్తా సత్కారం

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. మండలి సందర్శనకు వచ్చిన రేవంత్‌ను గుత్తా తన ఛాంబర్‌కు ఆహ్వానించారు. రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కొండా సురేఖకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డిపై చీటింగ్ కేసు

**హైదరాబాద్ :**మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిపై భూకబ్జా కేసు నమోదయింది. తమ భూమిని ఆక్రమించారంటూ గిరిజనులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని కేశవపురంలో 47 ఎకరాల గిరిజనుల భూమిని మల్లారెడ్డి కబ్జా చేశారని ఆరోపిస్తూ శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో భిక్షపతి అనే వ్యక్తితో కలిసి పలువురు ఫిర్యాదు చేశారు. ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. దీంతో ఫిర్యాదు స్వీకరించిన శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. మల్లారెడ్డిపై పోలీసులు నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## బీఆర్ఎస్ ఓటమి తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో ఓటమి తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమే. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ కుంగి పోవద్దు. మానసికంగా ధైర్యంగా ఉండాలి. లోకల్?బాడీ ఎన్నికల్లో కలిసికట్టుగా విజయం సాధిద్దాం. పిలిస్తే నేను గంటలో వస్త' అని హరీశ్?రావు అన్నారు. పార్లమెంట్ లో దాడి దురదృష్టకరం (బాక్స్)పార్లమెంట్ లో దాడి జరగడం దురదృష్టకరమని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. లోక్?సభలో ఎంపీలకే భద్రత కరువైంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలి. గొప్పలు చెప్పడం కాదు.. భద్రత లోపాలను సరి చేసుకోవాలి' అని బీజేపీ ప్రభుత్వానికి సూచించారు.

## ప్రజల సొమ్మును అప్పనంగా పంచిపెట్టబోం

- మొదటి పేజి తరువాయి

అలాంటి సొ మ్మును అనర్హులకు ఇవ్వబోమని తేల్చిచెప్పారు. సాగు భూమికి, సేద్యం చేసే వారికే రైతుబంధు ఇచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో అవసరమైన మార్పులు చేస్తుందని చెప్పారు. ఇప్పటికే సాగు పనులు ఊపందుకోవడంతో ఈసారి కూడా పాత పద్ధతిలోనే రైతుబంధు నిధులు విడుదల చేస్తున్నట్లు జీవన్ రెడ్డి వివరించారు. 5 ఎకరాలు లేదా 10 ఎకరాల వరకే రైతు బంధు ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెప్పారు. ఈ ప్రతిపాదనకు రైతాంగంతో పాటు సామాన్యుల నుంచి సానుకూల స్పందన వస్తోందన్నారు. రైతు భరోసా పథకంతో పాటు రూ. 2 లక్షల రుణమాఫీకి సంబంధించి విధివిధానాలపై ప్రభుత్వం చర్చిస్తోందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రోళ్ల వాగు ప్రాజెక్టును ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతు భరోసా విధివిధానాలను రూపొందించి త్వరలోనే రైతు కూలీలను ఆదుకుంటామని చెప్పారు. రైతు రుణమాఫీ నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్సీ చెప్పారు. యాసంగి పంటకు సంబంధించి ఎలాంటి కోతల్లేకుండా కొనుగోలు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని వివరించారు.

## ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి లాంటి నేతలు అవివేకంతో కూడిన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌నుంచి పది మంది ఎమ్మెల్యేలు పార్టీ వీడి వెళ్తారని రాజసింగ్ మాట్లాడుతున్నారని, ఆయన ఏమైనా జ్యోతిష్యం చదివారా? అని ఎద్దేవా చేశారు. ఇలాంటి నేతలు తొలుత తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్ష సభ్యులుగా ప్రభుత్వ పరంగా ఏమైనా లోటు పాట్లు ఉంటే వాటిని ఎత్తిచూపాలని చెప్పారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం దాదాపు గంటకుపైగా పొన్నం వాకింగ్ చేశారు. తర్వాత పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు.ప్రభుత్వం మారిందని, విధివిధానాలు కూడా మారాయని, విపక్షాలకు విలువ ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దానిని వినియోగించకుండా రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదన్నారు. 'ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేతే'. జాగ్రత్త అని హెచ్చరించారు. సీనియారిటీ ప్రకారంగా ప్రొటెం స్పీకర్‌ను నియమిస్తారని, ప్రతీసారి మతపరమైన అంశాన్ని తీసుకురావాలని చూస్తే బాగుండదంటూ బీజేపీ నేతలు ప్రమాణస్వీకారం చేయకపోవడాన్ని పరోక్షంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దింపేందుకు బీఆర్ఎస్, బీజేపీ, మజ్లిస్ పార్టీలు ఒక్కటై హంగ్ తీసుకవచ్చేలా కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన బిడ్డలెవరూ పార్టీని వీడరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఇకనైనా మూర?పు ఆలోచనలు మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని, తమ ప్రభుత్వం సంస్థను బలోపేతం చేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుపై మహిళలు, ప్రయాణికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్సె క్కి ఎక్కడికి వెళ్తున్నారమ్మా అంటూ మహిళలను పలకరించారు. ఉచిత ప్రయాణం ఎలా ఉంది? ఇంకేమన్నా సౌకర్యాలు కావాలా? అని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మీ కోసం ఉందని మీ సౌకర్యం కోసం సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులందరం కలిసి నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తున్నామని చెప్పారు. మరిన్ని బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

# ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధిని కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి.....






- ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్.....
- ఆలేరు లో ఆటో డ్రైవర్ ల మహా ప్రదర్శన...

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 13:**కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా అమలు చేస్తున్న,మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వల్ల ఉపాధిని కోల్పోయి రోడ్డున పడిన ఆటో డ్రైవర్ లను ఆదుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ డిమాండ్ చేశారు.బుదవారం నాడు ఆలేరు లో ఆటో డ్రైవర్ లు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు.ఆలేరు పెద్ద వాగు నుండి బస్ స్టాండ్,రైల్వే స్టేషన్,రైల్వే గేట్ మీదుగా,స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది.గంట వరకు ఆటో డ్రైవర్ లు ధర్నా చేపట్టడం జరిగింది.అనంతరం తహాశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా, జనార్ధన్ మాట్లాడుతూ,ఆటో వృత్తిని నమ్ముకొని,తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో డ్రైవర్ లు,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తో పెనం మీద నుండి,పొయిలో పడ్డ చందంగా మారిందని అన్నారు.ఆటో రోడ్డు పై తిరిగితే,ఆటో డ్రైవర్ కుటుంబానికి తిండి,పిల్లల చదువులు,ఫీజులు,నిత్యవసర వస్తువుల,ఇతర అన్ని రకాల అవసరాలతో పాటు,ఫైనాన్స్ లో లక్షల రూపాయలు అప్పు పెట్టి తీసుకున్న రోజు వారీగా ఫైనాన్స్ చెల్లింపులు ఆగిపోయాయని,ఆటో డ్రైవర్ ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్ లకు ప్రమాద భీమా 25 లక్షలకు తగ్గకుండా జీ ఓ ను విడుదల చేయాలని,అలాగే భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఉచిత బస్సు ప్రయాణం మూలంగా, ఆగమవుతున్న ఆటో డ్రైవర్ లకు నెలకు ఆరు వేల రూపాయల జీవన భృతి కింద చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ లు ఫైనాన్స్ లల్లో తీసుకుంటున్న ఆటోలకు ప్రభుత్వం అధిక మొత్తంలో రాయితీలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు దండు ఐలయ్య,పంజాల మహేందర్,గడ్డమీది వెంకటేష్, బేతి వెంకటేష్,మిట్టపల్లి పాండు,కళ్లెం రాజు, తమ్మడి రమేష్, ఐలి శ్రీను, ఉఛంతల మల్లేష్,దాసరి మల్లేష్, నీరటి రాన్నర్సయ్య,కళ్లెం నర్సింలు,గోవిందు బిక్ష పతి, ఐలి వెంకటేష్,దూపటి బాలస్వామి, నారం సిద్దులు,పప్పుల రాజు, ఆయా యూనియన్ లు, ప్రజా సంఘాల నాయకులు కేమిడి ఉప్పలయ్య,పద్మ సుదర్శన్,మొరిగాడి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ హరిత గృహముల పోటీల కొరకు సింగరేణియుల నుండి ధరఖాస్తులు కొరడమైనది.

- సింగరేణి దినోత్సవం వేడుకలలో స్టాల్స్ కొరకు ధరఖాస్తుల ఆహ్వానం.
- డిజిఎం(పర్సనల్) ఎస్. రమేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**సింగరేణి దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని పివి కాలనీ మరియు బంగ్లాస్ ఏరియాలోని కంపెనీ క్వార్టర్స్ నందు ఉత్తమ హరిత గృహములకు తేదీ: 20.12.2023 ఉదయం 10:00 గంటల నుండి ఉత్తమ గృహాల ఎంపిక కొరకు కమిటీ సభ్యులు కాలనీలలో పర్యటించనున్నారు. ఈ కమిటీ వారు పచ్చదనం పరిశుభ్రత తో కళకళలాడే ఉద్యోగుల గృహాలలో అత్యుత్తమమైన ఎంపిక చేసిన వాటిలో ఉత్తమ మరియు కన్సోలేషన్ బహుమతులను సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల వేదికపై గౌరవ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చే బహుమతి ప్రధానం చేయబడుతుంది. కావున ఆసక్తి గల ఉద్యోగులు తమ యొక్క పేర్లను తేదీ: 19.12.2023 లోపు జిఎం కార్యలయం లోని పర్యావరణ విభాగం పర్యావరణ అధికారి జే శ్రీనివాస్ రావు (%జవశ్రీశ్రీ చీశీ%: 8332974977) వద్ద నమోదు చేసుకోవలసినదిగా డిజిఎం(పర్సనల్) ఎస్. రమేష్ తెలియజేశారు.

**సింగరేణి దినోత్సవం వేడుకలలో స్టాల్స్ కొరకు ధరఖాస్తుల ఆహ్వానం - డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్**

సింగరేణి దినోత్సవ వేడుకలు 2023 ను పురస్కరించుకొని పివి కాలనీ భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో డిసెంబర్ 23న నిర్వహించబడనున్న సింగరేణి దినోత్సవం సందర్భంగా తినుబండారాలు మరియు వివిధ రకాల స్టాల్స్ ను కంపెనీ నిబంధనలకు అనుగుణంగా పెట్టుకొనుటకు ఆసక్తి గల వ్యాపార వర్గాల వారు తమ దరఖాస్తులను ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా తమ దరఖాస్తులను జిఎం కార్యలయం లోని పర్సనల్ డిపార్ట్మెంట్ నందు అందజేసి తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్ తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి టచ్ రగ్బీ పోటీలలో మెదక్ జిల్లాకు వెండి పథకం.కోచ్. గణేష్ రవికుమార్..వేల్లడి









**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 13 :**67 వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 టచ్ రగ్బీ పోటీలలో మెదక్ జిల్లాకు బాలికల విభాగంలో రెండవ స్థానం పొంది వెండి పతాక సాధించిందని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు. ఈనెల 10,11,12వ తేదీలలో మేడ్చల్ జిల్లా కేంద్రంలోని కేఎల్ఆర్ క్రికెట్ గ్రౌండ్లో జరిగిన పోటీలలో ఉమ్మడి తెలంగాణలోని పది జిల్లాల టీములు పాల్గొనగా మెదక్ జిల్లా మంచి ప్రతిభ చూపి వెండి పథకం సాధించింది. ఫైనల్ పోటీల్లో మహబూబ్ నగర్ జిల్లాతో జరిగిన పోటీలో హెూరాహెూరి తలపడి రెండవ స్థానం సాదించింది.బాలికల విభాగం లో వెండి పథకం సాధించిన వారిలో గాయత్రి,లాస్య,దివ్య,కావ్య,గ్రీష్మ,సాయిప్రత్యూశ,శ్రీవాని,సారిబా,నందిని,వైష్ణవి,రాణికుమారి,వర్షశ్రీ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేష్,పిడి లు శారదా,వెంకటేష్,పి.ఈ.టి చంటి,శ్రీనాథ్ పాల్గొన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లా బాలికలు వెండి పథకం సాధించడం పట్ల మెదక్ జిల్లా డి.ఈ. ఓ రాధాకృష్ణ, చేగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నీరజ,ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూపాల్ రెడ్డి, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ వివేక్, ఇతక్షిలా స్కూల్ ప్రిన్సిపాల్ శరత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## ఆదివాసి కుటుంబాలకు అండగా మేము ఉంటాం.

- ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, మట్టా దయానంద్




**సీకే న్యూస్ సత్తుపల్లి మేజర్. మునీర్ డిసెంబర్ 13.**పెనుబల్లి మండల పరిధిలోని చాకలి చౌడారం గ్రామం లో నివసిస్తున్న గుత్తి కొయల కుటుంబాల ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్ట రాగమయి మట్టా దయానంద్ కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అదునాతన నూతన అభివృద్ధి జీవితంలో నడుస్తున్న రోజుల్లో కూడా నేటికీ కనీసం త్రాగు నీరు,ఇంటికి కరెంటు, రోడ్డు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతు, కనీస సౌకర్యాలు లేక చీకటి జీవితాలు గడుపుతున్న ఆదివాసీ కుటుంబాల భాదలు నివసిస్తున్న గ్రామస్తులు అడిగి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలుసుకున్నారు. గుత్తికొయులు కుటుంబాలకు రేషన్ కార్డు లు, ఆధార్ కార్డులు , ఓటు హక్కు ఇచ్చిన గత ప్రభుత్వాలు వారికీ మాత్రం కనీస మానవ జీవిత సౌకర్యలు మాత్రం అందించలేదు అని ఎమ్మెల్యే ప్రశ్నించినరు.

మానవతా దృక్పధం తో అందరం వారి కుటుంబాలకు అండగా ఉందాం అని చాకలి చౌడారం గ్రామ అధ్వనా పరిస్థితి ని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డికి , ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రివర్యులకు తెలియజేసి న్యాయం చెయ్యటానికి కృషి చేస్తానని సత్తుపల్లి నియోజకవర్గ%శీ% ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు . పలు గ్రామాల సమస్యలు పై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలకు తగిన పరిష్కారం జరిగే విధంగా చూస్తామని గ్రామస్తులకి హామీ ఇచ్చినారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, టిడిపి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెదక్.ఎంపి . రాజీనామా సమర్పించిన. కొత్త ప్రభాకర్ రెడ్డి



**సి కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ డిసెంబరు.13 :**మెదక్ పార్లమెంటు సభ్యుడిగా రెండు పర్యాయాలు సేవ చేసి,మొన్న జరిగినటువంటీ 2023 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో దుబ్బాక నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా పోటి చేసి గెలిచిన సందర్భంగా, తాను మెదక్ పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సందర్భంగా అందులో భాగంగా నేడు లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాకు తన సభ్యత్వాన్ని ఉపసంహరించు కుంటు, రాజీనామా పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు. మెదక్ ఎంపిగా తాను ప్రజలకు చేసిన సేవలు,అభివృద్ధి పనులు, 10 ఏళ్ళు గా పార్లమెంట్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు..

ఈ క్రమంలో రెండు సార్లు భారీ మెజార్టీ తో గెలిపించి సేవ చేసుకునే అవకాశం కల్పించిన మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు అందరికి పెరు పెరున కృతజ్ఞతలు తెలియజేశారు.వారి వెంట.

%వీ ్ర% నామ నాగేశ్వరరావు.%వీ్రా% బి.బి పటేల్ తదితరులు పాల్గొన్నారు

## కోరుకొండ సైనిక పాఠశాలలో ప్రవేశానికై ప్రకటన....



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 13 :**2024 - 25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక పాఠశాలలో 6 వ తరగతి, 9 వ తరగతులలో ప్రవేశానికై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటనను వెలువరించిందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు.దీని ప్రకారం ఆరవ తరగతిలో బాల బాలికల ప్రవేశం కొరకు 10 నుండి 12 సంవత్సరాల వయసు 31.03. 2024 వరకు ఉండి 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 9వ తరగతిలో బాలబాలికల ప్రవేశం కొరకు 13 నుండి 15 సంవత్సరాల వయసు 31.03. 2024 వరకు ఉండి 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.జనరల్, ఎక్స్ సర్వీస్ మెన్, రక్షణ దళాల్లో పని చేయువారు, ఓబిసి విద్యార్థుల ప్రవేశ పరీక్ష ఫీజు 650 రూపాయలుగా , ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 500 రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు. https://exams.nta.ac.in/AISSEE/ అనే వెబ్ సైటు ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించాలని, ఆన్లైన్ దరఖాస్తు చివరి తేదీ 16.12.2023 సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఆన్లైన్ ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 16.12. 2023 రాత్రి 11.50 గంటల వరకు కలదని, ప్రవేశపరీక్ష 21.01.2024, ఆదివారం రోజున ఓఎంఆర్ పద్ధతి ద్వారా నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాలకై www.nta.ac.in లేదా https://exams.nta.ac.in/AISSEE/ అనే వెబ్సైటును సందర్శించాలని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం విజయవంతం చేయండి

- బోయ రాములు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



**సీకే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్ ) డిసెంబర్ 13:**చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రాములు మాట్లాడుతూ నూతనంగా భాద్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఉద్యోగ ఉపాధ్యాయులకు మంచి పి ఆర్ సీ ప్రకటించలని, 2004 నుండి నియమకమైన ఉద్యోగ ఉపాధ్యాయులు పాలిట శాపంగా మారిన సీ పీ యస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సర్వసభ్య సమావేశం భువనగిరి జిల్లా కేంద్రం లో ఈ నెల 17న ఆదివారం రోజు మధ్యాహ్నం 1.00గంటకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానం విజయ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. కావున ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత...



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 13 :**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిపల్లి మూడోవ వార్డు లో రుద్ర బోయన వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరిగుట్ట సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పరామర్శించి 5000/-రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరిగుట్ట ప్రధాన కార్యదర్శి శిఖ శ్రీనివాస్ మరియు గౌటి సదానద్ మరియు సుదగాని కృష్ణ , తుపాకుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న గ్రామీణ డెక్ సేవక్ నీర్వదిక సమ్మె.



**సీకే న్యూస్ సత్తుపల్లి మేజర్. (మునీర్).డిసెంబర్ 13.**

గ్రామీన డాక్ సేవకుల నిర్వాదిక సమ్మె రెండవరోజు కొనసాగుతుంది ప్రధానమైన రెండు యూనియ జే సి ఏ ఏర్పడి నిర్వాదిక సమ్మె కొనసాగుతుంది.పే రివిజన్ కమిటీ కమలేష్ చంద్రు సానుకుల సిఫార్సులను అమలు చేసేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుంది అని కావున భారత ప్రభుత్వం గ్రామిణ డాక్ సేవకు న్యాయమైన డిమాండ్లను మరియు గ్రామీణ ప్రాంత ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకోవలసిన భ్యాత ఉంది అని తెలియజేశారు.ఈ సమ్మెలో బి. కృష్ణ ప్రసాద్ జాయింట్ సెక్టరీ, బ్రాంచ్ ప్రెసిడెంట్ కో వెన్ కఫేశ్వరీ ,వామహేష్ ,నౌనికా ,రానీ , పి. మహేష్, బ్రాంచ్ సెక్రటరీ బి. నర్సింహారావు శాఖ అధ్యక్షుడు ఏస్ డి. జాని ,రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి యో పట్టాబి రామయ్య పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారు

- పది రోజులు కూడా కాలేదు అప్పుడే విమర్శల
- ప్రతి హామీని నెరవేర్చుతాం
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్




అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నేతలంతా మతి భ్రమించి మాట్లాడుతున్నారని పది రోజులు కూడా కాని ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ధ్వజమెత్తారు.బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పిన వారి తీరు మారడం లేదని పోటీలో గెలుపు ఓటములు సహజమని అవసరం ఐతే ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి గానీ విమర్శించడమే పని గా పెట్టుకొని ప్రభుత్వం పై పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రభుత్వ సంస్థలను ప్రక్షాళన చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ పై నమ్మకం ఉంచే ప్రజలు అత్యధిక మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఈ ప్రజా ప్రభుత్వంలో వారికి ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారని స్పష్టం చేశారు. అనంతరం పోట్ల నాగేశ్వర్ రావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వర్ రావులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ సంక్షేమాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా పని చేస్తున్న ప్రభుత్వంపై ప్రతి పక్ష నేతలు విషం చిమ్ముతున్నారని అన్నారు.ఇకనైనా తప్పుడు ప్రచారాలు మాని ప్రజలపై ప్రజా సంక్షేమానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

## పేదలకు ఇళ్ల కేటాయింపుపై

# C M. ఫోకస్





**సీకే న్యూస్ చెగుంట రిపోటర్ కొండి. శ్రీనివాస్ డిసెంబర్.13 :**పెద్దలకు ఇల్లు స్థలాల కోసం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం.పోకస్ నిర్వహించారు.
అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేలా కార్యాచరణ
గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష
ఇండ్ల నిర్మాణానికి 3, 4 నమూనాలు సిద్ధం చేయాలని
ఆదేశంగృహ నిర్మాణ సంస్థ పునరుద్ధరణకు ఆదేశాలు
ప్రస్తుతం రోడ్లు, భవనాల శాఖలో ఉన్న గృహనిర్మాణ శాఖ
ఇతర శాఖల నుంచి సిబ్బందిని తీసుకోవాలని నిర్ణయం
ఇందిరమ్మ ఇళ్లపై త్వరలోనే సీఎం రేవంత్ సమీక్ష
సీఎం సమీక్ష తర్వాత ఇండ్ల నిర్మాణానికి విధివిధానాలు ఖరారు మన..కాంగ్రెస్... మన..తెలంగాణ..సీఎం రేవంత్‌అన్న చెరుకు శ్రీనన్న
జై తెలంగాణ – జై కాంగ్రెస్
కాంగ్రెస్.పార్టీ మండల్ జనరల్ సెక్రెటరీ .కొండి శ్రీనివాస్


## జాతీయ స్థాయి కరాటే పోటీలకు విశ్వశాంతి విద్యార్థి.

- ప్రోత్సాహక బహుమతిగా రూ.3000 అందజేత.



**సీకే న్యూస్ సత్తుపల్లి మేజర్.ప్రతినిధి మునీర్.డిసెంబర్ 13.**ఈనెల 17 నుంచి ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు స్థానిక విశ్వశాంతి విద్యాలయం కు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి గుమ్మడిదల ఉదయ్ కిరణ్ ఎన్నికయ్యాడు. బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ విద్యార్థిని అభినందిస్తూ విశ్వశాంతి యాజమాన్యం రూ. 2000, ఆ పాఠశాల తెలుగు పండితులు రామిశెట్టి వెంకట రమణ మూర్తి రూ. 1000 ఆర్థిక సహాయం అందజేశారు. కరాటే లో ఈ విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పిచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల మొదటి వారంలో నల్గొండ ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీలలో ఉదయ్ కిరణ్ అండర్ 14 విభాగంలో ప్రథమ స్థానంలో నిలవడం ద్వారా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. అభినందన కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించిన వలిగొండ కాంగ్రెస్ కార్యకర్తలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల వెంకన్న బత్తిని సహదేవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈరోజు అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాదులోని అతని నివాసంలో కలుసుకొని శలువతో సన్మానం చేసి పూలబోకి అందించి ఘనంగా సన్మానం చేసినారు.

## బోదాపురం పంచాయతీ క్రీడాకారుల కిట్స్ పంపిణీ



**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్ 13:**ములుగు జిల్లా ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలోని బోదాపురం పంచాయతీ బుధవారం జరిగిన కార్యక్రమంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మంజూరైన క్రీడాకారుల కిట్స్ ను బోదాపురం పంచాయతీ సర్పంచ్ సోడి రాధ, ఎంపీటిసి రెగ బిక్షపతి, సెక్రటరీ అట్టం గురునాద్,ఆధ్వర్యంలో క్రీడాకారులకు కిట్స్ పంపిణి చేశారు. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కాపేడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ గొంది హనుమంత్ మాట్లాడుతూ క్రీడా లో స్నేహ బందాలను, దేహాదారుడ్యాన్ని పెంపోందిస్తాయని తెలిపారు. కాపేడ్ స్వచ్ఛంద మాని మేటర్, పిసా మొబలైజర్ కనితి ప్రశాంత్ మాట్లాడుతూ యువత క్రీడా రంగంలో రానించాలని, మత్తు పానీయాలకు, బానిస కాకుండా ఉండాలని క్రీడాకారులకు తెలిపారు. ఈసందర్బంగా సర్పంచ్ సోడి రాధ, ఎంపిటిసి రేగ బిక్షపతి, ముఖ్య అతిదులుగా పాల్గొని మంజూరైన కిట్స్ ను క్రీడాకారులకు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కె చందర్ రావు, కాపేడ్ సంస్థ కోఆర్డినేటర్ గొంది హనుమంత్, పిసా మొబలైజర్ కె ప్రశాంత్, గ్రామ యువత,తదితరులు పాల్గొన్నారు.

# అశ్విని మెటర్నటీ హాస్పిటల్ లోఉచిత వైద్య శిబిరం




**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 13:** ప్రారంభించిన ప్రముక డాక్టర్ రాధాకృష్ణ మూర్తి
భువనగిరి పట్టణంలో ప్రముఖ అశ్విని మెటర్నిటీ హాస్పిటల్ శ్రీకర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ప్రముఖ డాక్టర్ రాధాకృష్ణ మూర్తి.ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ మా ట్రస్టు ద్వారా అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈరోజు ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు ఉచితంగా 150 మంది పేషంట్లను చూడడం జరిగిందని తెలిపారు. రోగులకుసంబంధించిన టాబ్లెట్స్ మరియు ఉన్నత వైద్యం కోసం హైదరాబాద్కు రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలనుఉపయోగించుకోవాలని డాక్టర్ రాధాకృష్ణమూర్తి తెలిపారు.
ఈ కార్యక్రమం లో, డాక్టర్స్ మరియు కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ,మెడికల్ షాప్ రాజు,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

## బ్రిలియంట్ పాఠశాల విద్యార్థికి కుంగ్ ఫు అండ్ కరాటే లో గోల్డ్ మెడల్

**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్13**
బ్రిలియంట్ పాఠశాలలో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థి టి శ్రీరామ్ ఆదివారం 10వ తేదీ న కృష్ణాజిల్లా నందిగామలో నిర్వహించిన 4%ష్ట్ర% నేషనల్ లెవెల్ కుంగ్ ఫు అండ్ కరాటే లో ఓపెన్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించటం జరిగింది.
ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నక్క. కృష్ణయ్య అభినందించారు మరియు ఇంకా ముందు ముందు మరెన్నో పథకాలు సాధించాలని కోరుతూ ఇన్చార్జి పీ. మాధవి, రాణి, ముంతాజ్ ,అశోక్, మాధవి, రాజు,దీప,హమీద్, లక్ష్మీ ,పూజ ,భానుప్రియ ,శ్వేతా,కరాటే మాస్టర్ జే సందీప్,



శ్రీశైలం,స్రవంతి ,సన తదితర.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## గత ప్రభుత్వంలో నిరుద్యోగుల ఉసురు తీసిన టిఎస్పిఎస్సి అధికారులను జైలుకు పంపాలి

తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని ఆందోళన.



**సీ కే న్యూస్:**తెలంగాణ విద్యార్థి పరిషత్ నగర అధ్యక్షుడు అఖిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం విద్యార్థుల కోసం తీసుకుంటున్న చర్యలను, నిర్వహిస్తున్న సమీక్షలను, తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నామని అన్నారు.%ఖ్రూాజ% బోర్డ్ రద్దు చేసి నూతన బోర్డు ఏర్పాటు చేయడం పటిష్టంగా నిరుద్యోగ విద్యార్థులకు జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడం వంటి నిర్ణయాలు హర్షించదగ్గవి అని, అయితే గత ప్రభుత్వంలో టీఎస్పీఎస్సీ బోర్డ్ చైర్మన్ గంటా చక్రపాణి నుండి మొదలు పెడితే ప్రస్తుత సభ్యులు ఇప్పటి చైర్మన్ జనార్దన్ రెడ్డి వరకు నిర్లక్ష్యం వల్లే అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని అనేక మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయి కాబట్టి మళ్లీ అటువంటి ఘటనలను పునరావృతం కాకుండా అవినీతి అవకతవకలు నిర్లక్ష్యం ప్రదర్శించిన టిఎస్పిఎస్సి సభ్యులందరినీ వెంటనే జైలుకు పంపాలని అటువంటి పిశాచాలు సమాజంలో తిరగడం చూడలేమని కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్నామని అన్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించి, విచారణ జరిపించి వారికి కచ్చితంగా కఠిన శిక్షలు వేసి క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సోహేల్,మహేష్, అమాన్, సుజిత్,విష్ణు అక్మల్ సింహాద్రి ఆదిత్య అఖిలేష్ శశాంక్ కార్తీక్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనులకు ఉపాధి హామీ వర్తింపచెయ్యాలి.

- 18 ఏండ్లుగా గిరిజన బ్రతుకులు దుర్భరం.
- భద్రాచలం ఐటీడీఏ పిఓ ప్రతీక్ జైన్ ను కోరిన పాల్వంచ దుర్గ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గిరిజనులకు ఉపాధి హామీ పని పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ, మణుగూరు మండలం మాజి జెడ్పిటిసి పాల్వంచ దుర్గ బుధవారం భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతిక్ జైన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. మణుగూరు గ్రామపంచాయతీని 2005 సంవత్సరంలో మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారని. నేటి వరకు సుమారు 18 సంవత్సరాల పాటు ఉపాధి హామీ పథకం వర్తించలేదని ఫలితంగా ఎన్నో వేల మంది గిరిజనులు జీవన ఉపాధిని కోల్పోయారని పిఓ కు తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం అన్నారం కొత్త కొండాపురం రాజుపేట విటల్ రావు నగర్ బాపన కుంట మణుగూరు శేషగిరి నగర్ భగత్ సింగ్ నగర్ కాళీమాత ఏరియా సుందరయ్య నగర్ ఆదర్శనగర్ కుంకుడు చెట్ల గుంపు మొదలైన గ్రామాల్లో ఉన్న గిరిజనులకు ఉపాధి అవకాశాలు లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారని ఆమె వివరించారు. మండలంలో సుమారు 12,000 మంది గిరిజనులు ఉపాధికి దూరంగా ఉన్నారని, గిరిజనులందరి కి అందరికీ ఉపాధి పని కల్పించాలని పాల్వంచదుర్గ ఐటీడీఏ పీవో ప్రతిక్ జెన్ కు విజ్ఞప్తి చేసారు.

## రెడ్ క్రాస్ సేవలు అభినందనీ యం....

- రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిస్రా (విస్రాంత ఐఏఎస్అధికారి).






**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 13 :**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పిట్టలగూడెం ఇండియన్ రెడ్ క్రాస్ ఆద్వర్యంలో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్దులకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందులను అందజేశారు.అనంతరం గూడెం లో తిరిగి వారి జీవనవిధానం మరియు ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.నివసించటానికి గూడుకూడ సరిగా లేని వారికి 45 గుడిసెల పై టాటి పత్రీలను, మరియు వృద్ధులకు చలికాలంలో చలివేయకుండా ఉండేందుకు 48 మందికి రగ్గులను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిస్రా ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే వారికి ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ కు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అప్పగించిన పనులను దిగ్విజయంగా ప్రజల్లోకి తీసుకెల్లడమేకాకుండా ప్రజలను చైతన్య వంతులను చేయడంలో ముందజలో ఉంచిన సభ్యులందరిని అబినందించారు.జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ఇప్పటివరకు 16 క్యాంపు లను పూర్తి చేశామని తెలిపారు.
డివిజన్ చైర్మన్ సిద్ది వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...యాదాద్రి జిల్లా లోఇప్పటివరకు నిల్వహించిన క్యాపులకు సహకరించిన డాక్టర్ విజయ్ మరియు వైరి వైద్య బృందం కు ,రెడ్ క్రాస్ సభ్యుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర సిఈఓ మదన్ మోహన్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా అభివృద్ధి కి రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ లత ,దిడ్డి బాలాజీ, అంజయ్య ,జంపాల అంజయ్య ,శ్రీనివాస్, హమీద్, ఉపేధర. ,స్పందన ,రేణుకా , మోత్కూరు రెడ్ క్రాస్.చైర్మన్ ఓ. సత్యనాద్ ,సెక్రటరీ మంగేష్ ,ముప్పవెంకట్.రెడ్డి ,అనిల్ ,బాలంల మధు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్..



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 13 :భువనగిరి సీనియర్ జర్నలిస్ట్ ఏనుగు సురేష్ రెడ్డి ఇటీవల గొంతు క్యాన్సర్ కి చికిత్స చేయించుకున్నారు.విశ్రాంతిలో ఉన్న ఆయనను బుధవారం భువనగిరి మాజీ ఎంపీ బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్ పరామర్శించారు. ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు.భువనగిరికి ఎంపీగా వ్యవహారించిన సమయంలోని విషయాలను ఒకరికొకరు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా అండర్ డ్రైనేజీ.. అవస్థలు పడుతున్న జనాలు...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 13:భువనగిరి మున్సిపాలిటీ పదవ వార్డులోని అండర్ డ్రైనేజీ అస్తవ్యస్తంగా తయారైంది. డ్రైనేజీలో మురికి నీరు ఎక్కడికక్కడ చెత్తతో పూర్తిగా నిలిచిపోయింది. దీనితో రోజువారి మురికినీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బుధవారం కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సమస్యను పరిశీలించి మునిసిపల్ కమిషనర్ ను కలిసి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త నిరవధిక సమ్మె



సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత)డిసెంబర్ 13:గ్రామీణ తపాలా ఉద్యోగులు వారి నాణ్యమైన డిమాండ్ల కొరకు దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె సాగుతుంది దీనిలో భాగంగా రెండవ రోజు సమ్మెలో జిడిఎస్ ఉద్యోగులకు దేశవ్యాప్తంగా 2 లక్షల మంది నేడు సమ్మె బాటలో ఉన్నారు న్యాయమైన కోరికలను నెరవేర్చమని. కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసును అమలు చేయమని భువనగిరి హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టినాము ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సత్తయ్య బీపీఎం గారు తీవ్రంగా ఖండిస్తున్నారు ఈ సమావేశానికి భువనగిరి సబ్ డివిజన్ కింద ఉన్న అన్ని పోస్ట్ ఆఫీసులు భువనగిరి పోస్ట్ ఆఫీస్ ధర్నాలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు తపాల సేవలను నిలిపివేసి ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన జిడిఎస్ లందరికీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు భువనగిరి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి బిపిఎం లక్ష్మీ నరసయ్య గారు వెంకటయ్య బిపిఎం మారయ్య గారు అంజయ్య గారు మురళి భాస్కర్ సత్తిరెడ్డి వినయ్ సుకన్య బిపిఎం ఉమారాణి సునీత. సహారా లతీఫ్ నరసయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు నిరవధిక సమ్మెను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు సత్తయ్య గారు కోరారు

## నేడు కొత్త చాంబర్ లోకి మంత్రి పొంగులేటి

ఉదయం 9గంటలకు ముహూర్తం



ఖమ్మం సీ కే న్యూస్: రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో తనకు కేటాయించిన కొత్త చాంబర్ లోకి గురువారం ప్రవేశం చేయనున్నారు. అనంతరం ఆయా శాఖల మంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తారు. సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్ (రూమ్ నంబర్ 10, 11, 12)లో ఉదయం 9గంటలకు ఆసీనులు కానున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు వచ్చి కలవొచ్చని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతు లోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యచరణ చేపట్టాలి

- వ్యవసాయ కార్పొరేషన్లను సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- 14 వ్యవసాయ కార్పొరేషన్ల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు





సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:ప్రపంచంవ్యాప్తంగా వస్తున్న మార్పులను అనుగుణంగా ప్రస్తుత పోటీని తట్టుకునేలా సాంకేతికతను అందిపుచ్చుకుని అన్నదాతలకు ఉపయోగపడేలా కార్పొరేషన్లు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అన్నారు.

బుధవారం సచివాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖలపై మూడోరోజూ తుమ్మల సమీక్ష నిర్వహించారు. బుధవారం సమావేశంలో

వ్యయసాయ 14 కార్పొరేషన్లకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. టీఎస్ ఆయిల్ ఫెడ్, టీఎస్ ఆగ్రో, మార్క్ ఫెడ్, టీఎస్ డీసీ, టీఎస్ ఎస్ ఓసీఏ, ట్రెబ్స్, హాకా, తదితర కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..కార్పొరేషన్లు విజయవంతంగా రైతులకు సేవలు అందించేందుకు అవసరమైన పద్దతులను అవలంభించాలన్నారు. పంటల సాగులో ఇతర దేశాలు అనుసరిస్తున్న అత్యాధునిక విధానాలను మనం అలవరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి అత్యాధునిక పద్దతులను అందిపుచ్చుకుని రైతులకు లబ్ధిచేకూర్చేలా పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్లు కేవలం వ్యాపార దృక్పథంతోనే పనిచేయవద్దని రైతులకు ఉపయోగపడేలా విధానాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పాత పద్దతులకు స్వస్తిపలికి సరికొత్త విధానాలతో రైతులోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యాచరణ చేపట్టేలా కార్పొరేషన్లు పనిచేయాలన్నారు.

ప్రతీ కార్పొరేషన్ సరికొత్త సాంకేతికను అందిపుచ్చుకుని సమర్థంగా పనిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని వాటిని సక్రమమైన పద్దతుల్లో అమలు పరిచేలా కార్పొరేషన్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ దిశగా ఇప్పటి వరకు కార్పొరేషన్లు చేసిన కృషి ఏంటో పూర్తి నివేదిక సమర్పించాలని ఆయా కార్పొరేషన్ల అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశించారు. రైతులకు నష్టం జరిగే ఎటువంటి విధానాలకైనా వెంటనే స్వస్తిపలకాలని సూచించారు. ప్రైవేటు కంపెనీలకు లబ్ధిచేకూర్చే యంత్రాలు, ఎరువులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించొద్దన్నారు. అన్నిరకాల కార్పొరేషన్ల అభివృద్ధికి వెంటనే ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చే ఐదేళ్ల కు అవసరమయ్యేలా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా, రైతులు సంతోషంగా ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యానశాఖ భూములను వెంటనే శాఖపరంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. అన్ని కార్పొరేషన్ల ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. త్వరలోనే కార్పొరేషన్ల పనితీరుపై మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నవంబర్ నెల పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నవంబరు 20, 23 నెల పెన్షన్ ఇప్పటి వరకు ప్రభుత్వం విడుదల చేయకపోవడం చేత పెన్షనర్లు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్. భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వర రావు,భద్రాచలం డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బందు వెంకటేశ్వరరావు, కే ఎస్ ఎల్ వి ప్రసాద్ లు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని వెంటనే పెన్షన్లు విడుదల చేయాలని కోరారు. ఇకనుంచి నూతన ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీకి పెన్షన్లు ఇప్పించాలని కోరారు.

గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడిన ప్రభుత్వానికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ తరపున శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. కోశాధికారి డి కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాలం సత్యనారాయణ ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు, సుబ్బయ్య చౌదరి,, సుధాకర్ రెడ్డి, మాదిరెడ్డి రామ్మోహనరావు, బి రాజు, చుక్కా రాంబాబు, పంపన సత్యనారాయణ, సిహెచ్ సుందరనవమని, ఏ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో మీడియాకు మరియు అధికారులకు పూర్తి స్వేచ్ఛ

- నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందిస్తా మీకు ఎమ్మెల్యేను మాత్రమే కాదు మీ కుటుంబ సభ్యున్ని వీర్లపల్లి శంకర్
- గత ప్రభుత్వాల మాదిరిగా ఏ వర్గాన్ని ఇబ్బందులకు గురి చేసే ప్రసక్తే లేదు
- షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు
- క్యాంపు కార్యాలయ పూజలకు భారీ ఎత్తున హాజరైన కార్యకర్తలు
- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి, విశాలశ్రవణ్ రెడ్డి , ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ , శ్యాంసుందర్ రెడ్డి, హాజరు

శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 13 :( జీకే న్యూస్ )నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమాల పరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలంటే మీడియా,మరియు ప్రభుత్వ ఉద్యోగులు అన్ని విధాల సహకరించాలని, అప్పుడే నిస్వార్ధమైన పరిపాలన అందించేందుకు అవకాశం లభిస్తుంది.నేను ఎమ్మెల్యే మాత్రమే కాదు మీ కుటుంబ సభ్యున్ని కూడా అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికార లాంచనాలతో పాటు పార్టీ ముఖ్య శ్రేణులు ప్రజా ప్రతినిధులు తదితరులతో కలిసి కార్యాలయంలో అడుగుపెట్టారు. వేద పండితులు ఆశీర్వాదములతో ఆయన కార్యాలయంలో ఆసీనులైయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జెడ్పిటిసిలు పి. వెంకట్రాంరెడ్డి, విశాల శ్రావణ్ రెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక గౌడ్, కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో మొదటిసారిగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజలు ఎంతో విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని వారి విశ్వాసాన్ని ఏనాడు వమ్ము చేయనని హామీ ఇచ్చారు. చెప్పిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల రుణం తీర్చుకుంటామని భరోసా ఇచ్చారు. షాద్ నగర్ నియోజకవర్గంలో నూతన సంప్రదాయాలకు కొత్తవరవడికి శ్రీకారం చుట్టబోతున్నారని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా ఏ వర్గాన్ని ఇబ్బందులకు గురి చేసే ప్రసక్తే లేదని అన్నారు. అందరికీ స్వేచ్ఛను ప్రసాదిస్తామని అన్నారు. ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకున్నారని, వృత్తి పరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి ఒడిదుడుకులు ఉండవని స్పష్టం చేశారు. మీడియా వాస్తవాలను ప్రజలకు నిర్భయంగా చెప్పినప్పుడే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానం పెరుగుతుందని అన్నారు. ఏలాంటి కక్ష సాధింపు చర్యలు ఉండవని స్పష్టం చేశారు. అదేవిధంగా ఉద్యోగస్తులను కూడా ఏలాంటి ఇబ్బందులకు గురి చేయమని తన పార్టీ కార్యకర్తలు కూడా వినయ విధేయతలతో అందరిని మెప్పించే విధంగా పనులు చేస్తారని అన్నారు..





## సర్పంచ్ ల ఎన్నికలు ఒక సంవత్సరం గాడవు పెంచాలి



సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 13:ఈ రోజు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల

ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఎలిమినేటి కృష్ణ రెడ్డి పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క గారికి విజ్ఞప్తి చేసారు ఈ సందర్బంగా వారు మాట్లాడు తు కరోనా కారణంగా అనేక అభివృద్ధి పనులు పెండింగ్ లో పడ్డాయి అని తెలిపారు దాని మీద దూరష్టి పెట్టాలి అని కోరారు ఎన్నికలు కారణంగా అనేక బిల్లు లు పెండింగ్ పడ్డాయి అని తెలిపారు ఒక సంవత్సర%శీ% గడువు పెంచితే గ్రామాలలో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లో ననం పద్మ కృష్ణ తాంగ్గేలా పల్లి కల్పన శ్రీనివాస్ చరి

# ఉజలే షా దర్గా గంధం ఊరేగింపు



సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్13:భువనగిరి పట్టణం లో ని స్థానిక చెరువు కట్ట వద్ద గల ఉజలే షా దర్గా గంధం ఈ నెల 15 తేదీ నా నిర్వహించడం జరుగుతుంది అని కమిటీ సభ్యులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ఆహ్వానం అందజేశారు గంధం ఊరేగింపు లో రావాలి కమిటీ సభ్యులు కోరారు ఈ కార్యక్రమం లో దర్గా కమిటీ సభ్యులు ఎండీ జియా ఉద్దీన్. ఉసామోద్దీన్.సిరాజ్ ఉద్దీన్. సుజాద్దీన్. శామ్స్ ఉద్దీన్. సమీర్. ఇంతియాజ్. ఆమెర్. తదితరులు పాల్గున్నారు

# ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకనవుతా....

నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది..

నియోజకవర్గంలో ప్రజా సమస్యలు నియోజకవర్గ అభివృద్దే నాకు ముఖ్యం..

గెలుపులో క్రియాశీలక పాత్ర వహించిన మీ అందరికీ ధన్యవాదాలు..

అసెంబ్లీలో అవకాశం వచ్చిన ప్రతిసారి మన ప్రాంత అభివృద్ధి కొరకు మాట్లాడతా..

సిపిఐ నుండి బిఆర్ఎస్ లో చేరి విజయాన్ని అందించిన కార్యకర్తల సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు..

బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిద్దాం..

నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి నిధులు రాబట్టేందుకు పోరాటం చేద్దాం.

బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,

బుధవారం స్థానిక శాంతినగర్ కాలనీలో రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో సిపిఐ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తల నాయకుల సమావేశం బిఆర్ఎస్ నాయకులు తెల్లం లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు..

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రజల పక్షాన పోరాడే గొంతుకగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని అసెంబ్లీలో అవకాశం వచ్చినప్పుడల్లా భద్రాచలం ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు విన్నవిస్తానని ప్రధానంగా సాగు .త్రాగునీరు. భద్రాచలం పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించి నియోజకవర్గ ప్రజలు నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడతానని అన్నారు..

గతంలో గెలిచిన శాసనసభ్యులకు నాకు ఉన్న తేడా ప్రజా క్షేత్రంలో నిరూపించుకుంటారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎన్నో ఏళ్లుగా ఎర్రజెండా కింద ఉండి నా మీద నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీలో చేరి విజయాన్ని అందించిన సిపిఐ మాజీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు..

అనంతరం బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రతిపక్ష పాత్ర బలంగా పోషిద్దామని భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రావలసిన నిధులపై ప్రభుత్వాలకి అవకాశం దొరికినప్పుడల్లా విన్నవించుకోవాలని. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కొరకు ప్రభుత్వానికి కొన్ని రోజులు సమయం ఇచ్చి హామీల అమల కొరకు పోరాటం చేయాలని పోరాటాలు మనకు ఏమీ కొత్త కావని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రోద్బలంతో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడాలని కార్యకర్తలను కోరారు. గతంలో నేడు ఎప్పటికీ నాది ప్రజల పక్షాన పోరాటమేనని ఉద్ఘాటించారు..నా నిర్ణయానికి కట్టుబడి సిపిఐ నుండి బిఆర్ఎస్ లో చేరి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు కొరకు కృషి చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు..

ఈ సమావేశంలో బిఆర్ఎస్ భద్రాచలం పట్టణ నాయకులు ఆకోజు సునీల్ కుమార్. బిఆర్ఎస్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నే సత్యాలు. బిఆర్ఎస్ నాయకులు నోముల రామిరెడ్డి. బత్తుల నరసింహులు. హిమాం ఖాసిం. దొడ్డిపట్ల శివప్రసాద్. విశ్వనాథ్ .బద్ది బాబి. కొంగూరి రాము. నానిపల్లి శ్రీను. అందుర్తి సతీష్. మారెడ్డి గణేష్ .కొలిపాక శివ. మురాళ్ళ డానియల్ ప్రదీప్. నాగరాజు. ఖాదర్. రామకృష్ణ. వింజం నాగసాయి. నాని పల్లి ప్రమోద్. జక్కం గోపి. అర్జున్. రాము .చిన్న అర్జున్. నాగమ్మ. సీత .సుశీలమ్మ. గుంజ చెన్నకేశవ. గుంజ బాబు. గుంజా గురవయ్య. ఆలా సైదయ్య. తదితర నాయకులు పాల్గొన్నారు

## ఏపి స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎండియూ ఆపరేటర్లు.

- ఎండియూ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి.
- ఎండియూ ఆపరేటర్ల అల్లూరి జిల్లా గౌరవాధ్యక్షులు కురినాల విజయ్.
- అల్లూరి జిల్లా గౌరవ సలహాదారులు ప్రగళ్ళ రమేష్.



సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,

ఎటపాక : తూర్పు ఏజెన్సీ ప్రాంతమైన విలీన మండలాల్లోని రేషన్ షాపులు , కస్తూర్బా , ఆశ్రమ పాఠశాలల్లో ఏపి స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయ్ ప్రతాపరెడ్డి రెండు రోజుల పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎటపాక మండలంలోని పురుషోత్తపట్నం , గోగుబాక తదితర రేషన్ షాపుల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇటీవల తమకు మూడు నెలలుగా రేషన్ బియ్యం ఇవ్వలేదంటూ గోగుబాక గ్రామస్తులు నిరసన తెలపడంతో సమస్యపై ఆరా తీశారు. రేషన్ ఇవ్వడంతో సమస్య తీరిందని గ్రామస్తులు తెలిపారు. దాంతో ఫుడ్ కమిషన్ చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండియూ ఆపరేటర్ల అల్లూరి సీతారామరాజు జిల్లా గౌరవాధ్యక్షులు కురినాల విజయ్ కుమార్ , జిల్లా గౌరవ సలహాదారులు ప్రగళ్ళ రమేష్ , ఎండియూ ఆపరేటర్లతో ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయ్ ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు వివరించారు. దాంతో స్పందించిన%ఱ% ఫుడ్ కమిషన్ చైర్మన్ జిల్లా వ్యాప్తంగా ఎండియూ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్తానని , సానుకూలంగా పరిష్కరించే విధంగా చూస్తానని చెప్పడం జరిగిందని ఎండియూ ఆపరేటర్ల జిల్లా గౌరవాధ్యక్షులు కురినాల విజయ్ కుమార్ మీడియాకు తెలిపారు. దాంతో స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ కు ఎండియూ ఆపరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు ప్రగళ్ళ రమేష్ , ఎటపాక ఎండియూ ఆపరేటర్లు ఊర్మ చంద్రయ్య శ్రీరామ్ , చందు , నరేష్ , నాగేంద్ర , అనిల్ , రామారావు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన చికిత్స అందిస్తున్న సన్ రైజ్




ఖమ్మం ( సి కె న్యూస్ )

ఖమ్మం నగరం నందు అత్యాధునిక సదుపాయాలతో మెరుగైన వైద్యం సన్ రైజ్ పిల్లల హాస్పిటల్ నందు అందిస్తున్నట్లు పలువురు కొనియాడారు.ప్రత్యేక చిన్నపిల్లల వైద్య నిపుణులు ఎండి డాక్టర్ గౌతమ్ యలమూడి ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధతో పిల్లలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ మంచి పేరు సంపాదించారు.అహలదకరమైన వాతావరణము,అన్ని సదుపాయాలు, పిల్లలకు ఎంతటి వ్యాధి అయిన ఇట్టే కనిపెట్టి చికిత్స అందిస్తున్న వైద్యులు ఉన్నారని పిల్లల తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు.

## ఎమ్మెల్యే కుంభంకి శుభాకాంక్షలు తెలియజేసిన గొలి గూడెం కాంగ్రెస్ నాయకులు....



వలిగొండ ( సి కె న్యూస్ )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెం కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో గోలిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా మర్యాదపూర్వకంగా ఆయన్ని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని వారు కోరారు.నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేని వారు అడగడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కంచి రాములు,కోంతం వెంకట్ రెడ్డి,కాసర్ల నరసింహారెడ్డి,కాసర్ల మోహన్ రెడ్డి,సిలుగూరి సత్తిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీలో పారిశుద్ధ్య పనులు స్వయంగా చేపట్టిన తెలుగుదేశం పోలీట్ బ్యూరో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

ప్రభుత్వ కళాశాలలో ఇలాంటి పరిస్థితులు దారుణం

అధ్యాపక సిబ్బంది విద్యార్థులతో నేరుగా మాట్లాడిన బక్కని నర్సింహులు

"ఈతరం చదువులపై" స్పందించిన బక్కని నర్సింహులు

షాద్ నగర్ మున్సిపాలిటీ సాయాన్ని కోరిన మాజీ ఎమ్మెల్యే బక్కని

మహిళా కౌన్సిలర్ చెట్ల పావని నర్సింహులు తదితరుల చొరవ



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 13 ( సి కె న్యూస్ )షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న పరిస్థితులు అత్యంత దారుణమని ఒక విద్యాసంస్థలో ఎలాంటి కనీస సౌకర్యాలు లేకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలను సందర్శించి అక్కడి పారిశ్యుద్ధ పరిస్థితులను చూసి అవాక్కయ్యారు. అధ్యపక సిబ్బంది విద్యార్థులతో మాట్లాడి అక్కడి విషయాలను తెలుసుకున్నారు. కళాశాలలో అటెండర్, స్వీపర్ సౌకర్యం లేకపోవడం తాగునీరుకి ఇబ్బంది, విద్యుత్ సౌకర్యం సరిగ్గా లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల కిటికీల వద్ద చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఆయన స్వయంగా వాటిని ఊడ్చివేశారు. కళాశాల ప్రాంగణంలో కూడా చెత్తను స్వయంగా ఊడ్చారు. కళాశాల తరగతి గదుల్లో సెకండ్ ఇయర్ విద్యార్థులతో బక్కని నరసింహులు మాట్లాడారు. వారికి పలు విషయాలను వివరించారు.

ఒక చెరువు పది బావులతో సమానం, ఒక జలాశయం పది చెరువులతో సమానం. ఒక సంతానం పది రిజర్వాయర్లకు సమానం, మరియు ఒక చెట్టు పది సంతానానికి సమానం అనీ. – మత్స్య పురాణంలో చెప్పబడినట్టు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ స్వీయ రక్షణ ఎలా చేసుకుంటారు సమాజంలో తమ విద్యను అభ్యసిస్తున్న సందర్భంగా విద్యా వ్యవస్థను కూడా ఒక దేవాలయంగా భావించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో ఫోన్లో మాట్లాడి పరిశుద్ధ పనులు చేపట్టాల్సిందిగా సాయం కోరారు. స్థానిక కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు కూడా సంఘటన స్థలానికి వచ్చి కళాశాలలో పేరుకుపోయిన చెత్తాచెదారని తొలగించేందుకు మున్సిపల్ సిబ్బందితో శ్రీకారం చుట్టారు. ఇంకా కళాశాలలో తదుపరి చర్యల కోసం బక్కని నరసింహులు ముందుకు వచ్చారు. ప్రముఖులు ఇంకా విద్యావేత్తలు ప్రజాప్రతినిధులు కళాశాల అభివృద్ధి కోసం ముందుకు రావాలని బక్కని నరసింహులు సూచించారు

## వైభవంగా ప్రారంభమైన ముక్కోటి అధ్యయనోత్సవాలు.

- మత్స్యవతారంలో దర్శనమిచ్చిన రామయ్య



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,

ముక్కోటి ఏకాదశి వేడుక భద్రగిరిలో జరిగే ప్రధాన పండుగలలో ఒకటి. శ్రీరామచంద్ర మూర్తితో సీత, లక్ష్మణుడు. ఈ పండుగలను పురస్కరించుకుని భక్తులు వివిధ రకాల అలంకారాల లో దర్శనమిస్తారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలో సీతారామ కళ్యాణం శ్రీరామ నవమి, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ప్రధాన పండుగలుగా చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా, ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు జనవరి 2 వరకు కొనసాగనున్నాయి. అంతేకాకుండా జనవరి 3 నుంచి 5 వరకు విలాసోత్సవం, జనవరి 8న ఈ అధ్యయనోత్సవాల్లో భాగంగా విశ్వరూప సేవ.. పగల్ పట్టు, రాపట్టు సేవలు. ఈ ఉత్సవాల్లో అంతర్భాగంగా నిర్వహించనున్నారు.

మత్స్యావతారం విశిష్టత ..

శ్రీ మహావిష్ణువు ధరించిన అవతారాలలో మొదటి మత్స్యావతారం. దీనికి రెండు పురాణ గాధలు ఉన్నాయి. జ్ఞాననిధులైన బ్రహ్మ నుంచి అపహరించి సముద్రంలో దాగి ఉన్న సోమకాసురిని సంహరించడానికి మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్ధరించారు. రెండోది నావలో ఉన్న వైవస్వత మనువును, సప్తరు ములను సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధాలను జలప్రళయం నుంచి మత్స్యావతారంలో ఉన్న స్వామివారు రక్షిస్తారు. ఈ అవతారాన్ని పూజిస్తే కేతు గ్రహ దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

## తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా సురేష్...

- కార్యదర్శిగా యాదగిరి...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 13:తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కే.సురేష్, కార్యదర్శిగా కూరేళ్ల యాదగిరి నియమితులయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. జ్ఞానేశ్వర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేష్, యాదగిరిలు మాట్లాడుతూ...ఉద్యోగ సమస్యల పరిష్కారం కై తమ వంతు కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప శివ మారుతి అయ్యప్ప దేవాలయంలో

- అయ్యప్ప మాల దీక్షాపరులకు అన్నదానం చేసిన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ దంపతులు



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 13 ( సీకే న్యూస్ ) షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరక్ నగర్ మండలం షాద్ నగర్ టౌన్ లో గల శివ మారుతి అయ్యప్ప దేవాలయంలో బుధవారం రోజు మున్సిపల్ చైర్మన్ నరేందర్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప మాల దీక్షాపరులకు అన్నదానం చేశారు ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలన్నారు. అయ్యప్ప మాల దీక్షాపరులకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం అన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# రేవంత్.. సవాళ్ళ సవారీ

రాజకీయాలలో చోటుచేసుకునే పరిణామాలు కొందరి జాతకాలనే మార్చివేస్తాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్, రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి విషయంలో ఇది స్పష్టంగా రుజువైంది. ఉమ్మడి రాష్ట్రంలో రెండవ పర్యాయం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు తన మంత్రివర్గంలోకి కేసీఆర్‌ను తీసుకోకుండా పక్కనపెట్టారు. దీంతో ఆగ్రహించిన కేసీఆర్.. డిప్యూటీ స్పీకర్ పదవిని వదులుకుని తెలంగాణ ఉద్యమాన్ని రాజేశారు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా తెలంగాణ ఉద్యమం ప్రజా ఉద్యమంగా విస్తరించడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే కాకుండా కేసీఆర్ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. కేసీఆర్‌ను చంద్రబాబు తన మంత్రివర్గంలోకి తీసుకుని ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఉండేది కాదేమో అన్న అభిప్రాయం కూడా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ అధినేతగా, తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి అనతికాలంలోనే ఈ స్థాయికి ఎదగడానికి పరోక్షంగా కేసీఆరే కారణం. 2014 ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటుకు నోటు కేసులో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పకడ్బందీ వ్యూహరచనతో రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయించి జైలుకు పంపారు. ఏకైక కుమార్తె పెళ్లి సందర్భంగా రేవంత్ రెడ్డి బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ వెంటనే జైలుకు వెళ్ళవలసి వచ్చింది. ఈ సంఘటన జరిగి ఉండకపోతే రేవంత్ రెడ్డిలో కసి రగిలి ఉండేది కాదు. కుమార్తె పెళ్లిని దగ్గరుండి మరీ ఘనంగా జరిపించుకోలేని పరిస్థితి కల్పించిన కేసీఆర్‌పై పగబట్టిన రేవంత్ రెడ్డి, నాటి పరిణామాలను అవకాశంగా మలచుకున్నారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అతడిలోని దూకుడు స్వభావం, వాక్చాతుర్యం పట్ల ఆకర్షితుడైన రాహుల్ గాంధీ పీసీసీ అధ్యక్షుడిగా నియమించి ప్రోత్సహించారు.తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. కేసీఆర్ ఎత్తుగడలతో కునారిల్లుతున్న కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు కల్పించారు. ఈ నేపథ్యంలో ఇటు భారత రాష్ట్ర సమితి, అటు భారతీయ జనతా పార్టీ చేసిన వ్యూహాత్మక తప్పిదాలతో కేసీఆర్‌కు ప్రత్యామ్నాయంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుర్తించి ఆదరించారు. రేవంత్ రెడ్డి నాయకత్వానికి ప్రజలు జై కొట్టారు. తాజా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లభించినప్పటికీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకుండా కొన్ని శక్తులు రెండు రోజుల పాటు శక్తి వంచన లేకుండా ప్రయత్నించాయి. సొంత నియోజకవర్గం దాటి పక్క నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కూడా ప్రయత్నించలేకపోయిన కొంత మంది నాయకులను ముఖ్యమంత్రి పదవికి పోటీదారులుగా ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవడం కేసీఆర్ అండ్ కోకు సహజంగానే ఇష్టం ఉండదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కూడా రేవంత్ ముఖ్యమంత్రి కావడం ఇష్టం లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. జగన్ మనసులో ఏముందో గుర్తించిన కూలి మీడియా వెంటనే రంగంలోకి దిగి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికలో పీటముడి పడిందని ప్రచారం చేయడం మొదలెట్టింది. వాస్తవానికి ఫలితాలు రాకముందే కాంగ్రెస్ అధికారంలోకి అంటూ వస్తే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని రాహుల్ గాంధీ నిర్ణయించుకున్నారు. ఈ విషయం తెలుసో లేదో తెలియదు గానీ కొంత మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దింపుడు కళ్లెం ఆశతో ఢిల్లీ వెళ్లారు. కూలి మీడియా తన వంతు పాత్ర పోషించింది. ఈ దశలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసానికి వెళ్లి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరును శషభిషలకు ఆస్కారం లేకుండా సాయంత్రానికల్లా ప్రకటించాలని స్పష్టంచేయడం, ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిపై ఆశలు పెంచుకున్న భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డిని పక్కన కూర్చోబెట్టుకుని మరీ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ముఖ్యమంత్రిగా రేవంత్ పేరును ప్రకటించడం జరిగిపోయాయి. మొత్తానికి తాను లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి పదవిని రేవంత్ అందుకున్నారు. తెలంగాణ రాజకీయాలలో ఇంత వేగంగా ఎదిగిన నాయకుడు మరొకరు లేరంటే అతిశయోక్తి లేదు. తనలో ఇంత కసి, పట్టుదల పెరగడానికి కారణమైన కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి కృతజ్ఞుడై ఉంటాడా అంటే అది వేరే విషయం. చంద్రబాబు విషయంలో కేసీఆర్ అటువంటి కృతజ్ఞత ప్రదర్శించకపోగా శత్రుత్వం పెంచుకున్నారు. ఏది ఏమైనా కోరుకున్న పదవిని దక్కించుకున్న రేవంత్ రెడ్డి ప్రస్థానం ఇకపై ఎలా ఉండబోతున్నది? ఇప్పుడు ఆయన ముందున్న సవాళ్లేమిటి? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశాలుగా ఉన్నాయి. రేవంత్ రెడ్డిలోని దూకుడు స్వభావం, వాక్చాతుర్యం గురించి మాత్రమే చాలా మందికి తెలుసు గానీ ఆయన లోతైన మనిషి అని అతి కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఏయే దశల్లో ఏమేమి చేయాలో ఆయన ముందే నిర్ణయించుకుంటారు. ముఖ్యమంత్రిగా ఏమి చేయాలో కూడా ఆయన ముందే స్క్రిప్ట్ సిద్ధం చేసుకున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే పొట్టివాడే గానీ మహా గట్టివాడు. అయితే కాంగ్రెస్ పార్టీకి బొటాబొటి మెజారిటీ మాత్రమే లభించినందున ఎమ్మెల్యేలు అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లడం ప్రస్తుతం ఆయన ముందున్న అతి పెద్ద సవాల్. గత తొమ్మిదిన్నరేళ్లలో నిస్సిగ్గుగా పార్టీ ఫిరాయింపులు జరిగాయి. అధికారం లేకుండా ప్రతిపక్షంలో మనగలగడం కష్టసాధ్యమైన పనిగా పరిస్థితులను మార్చేశారు. దీనికితోడు సొంత పార్టీలోనే ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసిన వారు ఉన్నారు. వారు ఎప్పుడైనా పక్కలో బల్లెంలా మారవచ్చు. కడియం శ్రీహరి చెబుతున్నట్టుగా బీజేపీ, మజ్లిస్ పార్టీ సభ్యులను కూడా కలుపుకొంటే కేసీఆర్ బలగం 54 మంది ఉంటారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌లో చేరిపోవడానికి సిద్ధపడిన వారు, కేసీఆర్‌తో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్న వారు కూడా కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు. ఈ కారణంగా సుస్థిర ప్రభుత్వాన్ని అందించడం ప్రస్తుతానికి రేవంత్ రెడ్డికి కత్తి మీద సాము వంటిదే. సొంత పార్టీ వారి నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం కోసం బీఆర్ఎస్ నుంచి ఫిరాయింపులను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తారా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ప్రభుత్వాన్ని పడగొట్టడం కోసం కేసీఆర్ ప్రయత్నించకుండా ఉండరు. ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఈ కారణంగా బీఆర్ఎస్ తరఫున కొంత మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి ముఖ్యమంత్రి ప్రయత్నించే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే రేవంత్ రెడ్డిని తప్పు పట్టే నైతికతను కేసీఆర్ ఏనాడో కోల్పోయారు. మరోవైపు బీఆర్ఎస్‌ను కబళించడం ద్వారా వచ్చే ఎన్నికల నాటికి బలమైన ప్రతిపక్షంగా అవతరించడం కోసం బీజేపీ ప్రయత్నిస్తుంది. ఒకరకంగా చెప్పాలంటే ప్రభుత్వాన్ని కాపాడుకోవడంలో రేవంత్ రెడ్డికి ఎన్ని ఇబ్బందులు ఉన్నాయో, తన పార్టీని కాపాడుకోవడంలో కేసీఆర్‌కు కూడా అన్ని ఇబ్బందులు ఉన్నాయి.

### సార్వత్రికంతో సవాల్!

తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో స్పష్టత ఏర్పడాలంటే లోక్‌సభ ఎన్నికల వరకు వేచి చూడాలి. మరో మూడు నాలుగు నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోంది అన్నదాన్ని బట్టి ఆయా పార్టీల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. జరగబోయేవి లోక్‌సభ ఎన్నికలు కనుక ప్రధాని మోదీ ఆకర్షణతో బీజేపీ చెప్పుకోదగిన సంఖ్యలో సీట్లు సాధించవచ్చు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున కాంగ్రెస్ పార్టీ కూడా మెజారిటీ సీట్లను గెలుచుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ రెండు పార్టీల మధ్య నలిగిపోయేది బీఆర్ఎస్ మాత్రమే. గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు గెలుచుకోని పక్షంలో లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. మొత్తం 17 స్థానాలలో కనీసం ఆరేడు స్థానాలనైనా గెలుచుకోని పక్షంలో పార్టీని కాపాడుకోవడం కేసీఆర్‌కు కష్టమవుతుంది. ఈ ఎన్నికల్లో గెలిచిన 39 మందిలో కొందరు లోక్‌సభ ఎన్నికల తర్వాత ఫిరాయింపులకు పాల్పడే అవకాశం లేకపోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా లోక్‌సభ ఎన్నికలు విషమ పరీక్షే. మెజారిటీ స్థానాలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉంటుంది. తేడా వస్తే దాని ప్రభావం ఆయన భవిష్యత్తుపై పడుతుంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడం రేవంత్ రెడ్డికి ఇబ్బందికర పరిణామమే. ఆ పార్టీలో అధిష్ఠానం మాటే శిరోధార్యంగా ఒకప్పుడు ఉండేది. ఇప్పుడు అనేక రాష్ట్రాలలో పార్టీ అధిష్ఠానాన్ని ధిక్కరిస్తున్న వాళ్లను చూస్తున్నాం. శాసనసభ ఎన్నికలలో తమ తీర్పు ద్వారా కేసీఆర్‌ను ప్రతిపక్షంలోకి, రేవంత్ రెడ్డిని అధికారంలోకి పంపడం ద్వారా తెలంగాణ ప్రజలు తమ అభిప్రాయాలను స్పష్టంగానే చెప్పారు.

# ఒక్కో మామిడి పండు రూ.19,000 రూపాయలు.. ప్రపంచంలో ఖరీదైన రకాలు ఎన్నో

**హకుగిన్ నో టాయో రకానికి డిమాండ్**

**మనదేశంలోనూ మధ్యప్రదేశ్ లో మియాజాకి మామిడి సాగు**

**థాయిల్యాండ్ గోల్డెన్ పిల్లో పండు 500 డాలర్లు**



మన దగ్గర రూ.25-30 పెడితే మామిడి పండు లభిస్తుంది. కానీ, జపాన్ లోని హొక్కాయిదో దీవిలో హిరోయుకి నకగవ (62) పండించే మామిడి పండు ఒక్కటి కొనుక్కోవాలన్నా రూ.19,000 చెల్లించుకోవాలి. అక్కడ చెట్లపై పండిన వాటిని జాగ్రత్తగా తెంపి వాటిని మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో నిల్వ చేస్తారు. గ్రీన్ హౌస్ మధ్యలో, ఎప్పుడూ కూడా 36 డిగ్రీల ఉష్ణోగ్రత మధ్య మామిడి సాగు అవుతుంటుంది. తాను చేపట్టిన ఈ ప్రత్యేక మామిడి సాగు ఏదో ఒక రోజు తనకు కాసుల వర్షం కురిపిస్తుందని నకగవ కూడా ఎప్పుడూ ఊహించలేదు. ప్రపంచంలో నేడు ఖరీదైన మామిడి రకాల్లో ఇది కూడా ఒకటి. ఒక్కో పండు డిమాండ్ ఆధారంగా కొన్ని సందర్భాల్లో 300 డాలర్లు (రూ.25వేలు) కూడా పలుకుతుంది. అంతకుముందు ఆయిల్ కంపెనీని నకగవ నడిపించేవారు. ధరలు పెరిగిపోవడంతో శిలాజ ఇంధనాలకు బయట ప్రత్యామ్నాయ వ్యాపారం కోసం అన్వేషణ మొదలు పెట్టారు. మియాజాకి ప్రాంతంలో మరో రైతు సూచనతో నకగవ మామిడి సాగులోకి వచ్చారు. నోరావర్క్స్, జపాన్ పేరుతో కంపెనీని ప్రారంభించారు. కొన్నేళ్ల తర్వాత తాను పండించే మామిడిని 'హకుగిన్ నో టాయో' పేరుతో ట్రేడ్ మార్క్ తీసుకున్నారు. దీనర్థం మంచులో సూర్యుడని.

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఖరీదైన మామిడి రకాలను పండిస్తున్నారు. జపాన్ నుంచి తెచ్చిన మియాజాకి మ్యాంగోని మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో సాగు చేస్తున్నారు. ఈ రకం మామిడి పండ్లు కిలో రూ.20,000కు విక్రయిస్తున్నారు. జపాన్ తో పాటు థాయిల్యాండ్, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్ లోనూ కొన్ని రకాలు సాగు చేస్తున్నారు. థాయిల్యాండ్ లో మా డక్ టాంగ్ లేదా గోల్డెన్ పిల్లో అనే మామిడి రకం ఒక్కో పండు 500 డాలర్లు పలుకుతుంది. వినూత్నమైన ఆకారం, భిన్నమైన రుచి ఉంటుంది. ఫిలిప్పీన్స్ లో కరబావో అనేది ఖరీదైన మామిడి రకం. మన దేశంలోని మహారాష్ట్రలో పండించే ఆల్ఫాన్సో రకం మామిడి పండ్లకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంటోంది. ప్రత్యేకమైన రుచి కలిగిన ఈ పండ్లు కిలో రూ.400కు పైన పలుకుతాయి. ఇక పాకిస్థాన్ లో సింధూరి ఖరీదైన రకంగా చెప్పుకోవచ్చు. ఈ పండ్లు అక్కడి నుంచి యూఏఈ, సౌదీ అరేబియా, యూరప్ కు ఎగుమతి అవుతున్నాయి.

# వర్షాలతో పొంచి ఉన్న ఫ్లూ ముప్పు! వీరిపై ప్రభావం ఎక్కువ?



**నగరంలో కురుస్తున్న వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. చల్లటి వాతావరణం నెలకొంది. మారిన వాతావరణంతో ప్రజలు చలి, జ్వరం, వాంతులు, విరోచనాలు, తలనొప్పి, ఒళ్లునొప్పులు, ద గ్గు, జలుబుతో ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. మరో వైపు రోడ్లపై మురుగునీరు నిలిచి, చెత్తా,చెదారం పేరుకుపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మలేరియా, డెంగీ, చికున్‌గున్యా ముప్పు పొంచి ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.**

**హైదరాబాద్ :** ఇటీవల నగరంలో కురిసిన వానల వల్ల నగరంలో వాతావరణం చల్లబడింది. న్యుమోనియా, అస్తమా, ఇతర శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందిపడుతున్న వారిని ఈ వాతావరణం మరింత ఇబ్బందులకు గురిచేస్తుందని చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు, గర్భిణులు, బాలింతలు ఈ వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రస్తుత వాతావరణం వైరస్‌కు అనుకూలమని, రెట్టింపు శక్తితో దాడి చేస్తుందని, ఫ్లూ ముప్పు పొంచి ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఫ్లూ లక్షణాలు కనిపిస్తే పరీక్షలు చేయించుకోవాలని, న్యుమోనియా, అస్తమా బాధితులకు దీనివల్ల ముప్పు ఉంటుందని చెబుతున్నారు. ఒకసారి వర్షం పడి ఆగిపోతే వైరస్ ప్రభావం అంతగా ఉండదని, కానీ ఒకే రోజు ఆగిఆగి వర్షం పడడం, ఆ తరువాత చల్లటి వాతావరణం చోటుచేసుకోవడం వల్ల వైరస్ విజృంభించే అవకాశాలున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఇన్‌ఫ్లూయంజా వైరస్ శక్తిమంతమైతే జలుబు, దగ్గు, జ్వరం, శ్వాసకోశ వ్యాధులు తీవ్రమవుతాయని చెప్పారు. రానున్న రెండుమూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో వ్యాదులు విజృభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**ఇలా జాగ్రత్తలు తీసుకోవాలి...**

- ఇంట్లోకి గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలి.
- చల్లటి వాతావరణం, వర్షంలో ఎక్కువ సేపు తడవకుండా

**జాగ్రత్తపడాలి.**

- దోమలు కుట్టకుండా శరీరాన్ని కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలి.
- మల, మూత్ర విసర్జన తరువాత సబ్బుతో చేతులు కడుక్కోవాలి.
- ఇంట్లో దోమ తెరలు వినియోగించాలి.
- వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి.
- ఫ్రిజ్‌లోని నీళ్లు, ఆహారం తీసుకోవద్దు.
- కాచి వడపోసిన నీళ్లు తాగాలి.
- పండ్లు, కూరగాయలు, పాలు, చపాతీలు ఎక్కువగా తీసుకోవాలి.
- రెండు రోజులుగా జ్వరం ఉంటే వైద్యుడ్ని సంప్రదించాలి.

**జాగ్రత్తగా ఉండాలి**

వాతావరణంలో మార్పులు పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. అనారోగ్యంతో ఉన్న వారు త్వరగా వైరస్ బారినపడతారు. వారిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో వారు తొందరగా అస్వస్థత పాలవుతారు. తలనొప్పి, కీళ్లనొప్పులు, జుట్టు రాలడం సమస్యలున్న వారిని ఇలాంటి వాతావరణం మరింత ఇబ్బందులకు గురిచేస్తుంది. సైనస్, ఇన్‌ఫెక్షన్లు, ఫ్లూ వంటి ఇబ్బందులున్న వారు మరింత ఇబ్బంది పడతారు. ఈ సీజన్‌లో ఫ్లూ విజృంభిస్తుంది. రద్దీ ప్రాంతంలో మాస్కులు ధరించాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.

## మిలియన్ డాలర్ల చిరునవ్వుతో శార్వరి వాగ్ యొక్క ఫ్యాషన్ ఫ్లెయిర్



# దేవర.. కళ్యాణ్ రామ్ క్లియర్ క్లారిటీ



ఆర్?ఆర్?ఆర్ సినిమా తర్వాత యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్? నటిస్తున్న సినిమా దేవర. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్?లో ప్రస్తుతం తారక్? ఫుల్? బిజీగా ఉన్నారు. ఆర్?ఆర్?ఆర్? సినిమా గ్లోబల్ హిట్ అయ్యాక ఎన్టీఆర్? చేస్తున్న మూవీ కావడంతో దేవరపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమాలోని ఎన్టీఆర్? తదితరుల ఫస్ట్ లుక్స్ రిలీజై ఆకట్టుకున్నాయి. దీంతో ఫ్యాన్స్? దేవర కొత్త అప్డేట్? కోసం ఫ్యాన్స్? వెయిట్ చేస్తున్నారు. తాజాగా హీరో నందమూరి కల్యాణ్ రామ్ నటించిన కొత్త సినిమా డెవిల్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్?లో అభిమానుల సమక్షంలో గ్రాండ్?గా జరిగింది. ఈ సందర్భంగా గతేడాది విడుదలైన బింబిసార సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది వేసవిలో ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నందమూరి ఫ్యాన్స్.. దేవర అప్డేట్ కావాలంటూ అరిచారు. దీంతో కల్యాణ్? రామ్.. ఎన్టీఆర్? సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “తమ్ముడు అప్డేట్స్ చెప్పొద్దన్నాడు. కానీ ఓ మాట చెప్పాలనుకుంటున్నాను. ఆర్ఆర్ఆర్ లాంటి పెద్ద సినిమా చేసిన తర్వాత నటులు, దర్శకుడు, నిర్మాతలకు తర్వాత చిత్రాల విషయంలో ఎక్కువ బాధ్యత ఉంటుంది. కథ, విజువల్స్ ఇలా ఎందులోనైనా ఒకవేళ తప్పు జరిగితే మీరు (ఫ్యాన్స్?) ఊరుకుంటారా? మేం తెలిసి తప్పు చేయం. బాధ్యతగా తీసుకుని మిమ్మల్ని అలరించేందుకు ఎంతో కష్టపడతాం. త్వరలో గ్లింప్స రాబోతుంది. సంబంధిత పనులు జరుగుతున్నాయి. దేవరతో మీకో కొత్త ప్రపంచం చూపించబోతున్నాం. మేమంతా చర్చించుకుని గ్లింప్స రిలీజ్ డేట్ త్వరలో ప్రకటిస్తాం. అప్పటి వరకు ఓపిక పట్టండి” అని కల్యాణ్? రామ్? విజ్ఞప్తి చేశారు. ఇక సినిమా విషయానికొస్తే.. రెండు భాగాలుగా రూపొందుతున్న దేవరకు కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. వసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ట్స్ పతాకాలపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్‌రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో బాలీవుడ్ నటి జాన్వీకపూర్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. ఈ మూవీలో బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. రత్న వేలు సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ రవిచంద్ర సంగీతం అందిస్తున్నారు. తొలి భాగం వచ్చే ఏడాది ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తర్వాత కేజీఎఫ్ ఫేమ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్?తో ఓ సినిమా చేయనున్నారు ఎన్టీఆర్.

## కేథరిన్ ట్రెసా అద్భుత మైన లుక్స్



# మారుతితో ప్రభాస్.. ఇది అసలు కథ



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. అతను చేస్తోన్న సినిమాలన్నీ పాన్ ఇండియా, పాన్ వరల్డ్ రేంజ్ ప్రాజెక్ట్స్ కావడం విశేషం. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తోన్న సలార్ సిరీస్ లో మొదటి పార్ట్ డిసెంబర్ 22న రిలీజ్ కావడానికి సిద్ధం అవుతోంది. ఈ మూవీపై ఫ్యాన్స్ చాలా ఎక్స్ పెక్టేషన్స్ పెట్టుకున్నారు. బాహుబలి నుంచి ప్రభాస్ నుంచి యాక్షన్, హై లెవల్ సినిమాలే అన్ని వస్తున్నాయి. సాహెూ, రాధేశ్యామ్, ఆదిపురుష్ సినిమాలు మూడు నెక్ట్స్ లెవల్ లోనే ప్రెజెంట్ చేశారు. సలార్ తర్వాత కల్కి 2898 ఏడీ, స్పిరిట్ సినిమాలు ఉన్నాయి. మధ్యలో మారుతి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. కెరియర్ లో ఎక్కువగా చిన్న సినిమాలు, మీడియం రేంజ్ బడ్జెట్ మూవీస్ మాత్రమే మారుతి ఇంత వరకు చేస్తున్నాడు.

అతని ట్రాక్ లో ఒక్క నాని తప్ప టైర్ 1 హీరోలు ఎవరు లేరు. అలాగే బ్లాక్ బస్టర్ అనిపించుకున్న సినిమా అంటే భలే భలే మగాడివోయ్ మాత్రమే. అయితే లోబడ్జెట్ లో మూవీస్ చేస్తూ సక్సెస్ కొట్టడం మారుతి స్టైల్. పెద్ద హీరోలతో ఎప్పుడు ట్రై చేయలేదు. అలాంటి మారుతికి ప్రభాస్ ఊహించని విధంగా సినిమా ఛాన్స్ ఇచ్చారు. దీనికి కారణం ప్రభాస్ కి ఎంటర్టైన్మెంట్ స్టోరీస్ మీద ఉన్న ఇంటరెస్ట్ అని తెలుస్తోంది. మిర్చి నుంచి చూసుకుంటే ప్రభాస్ కెరియర్ లో అన్ని సీరియస్ మోడ్ లో నడిచే కథలే కనిపిస్తాయి. కానీ ఫుల్ ఎనర్జీ, కామెడీతో ఒక మూవీ చేయాలని చాలా రోజుల నుంచి ప్రభాస్ అనుకుంటున్నాడంట. సీరియస్ కథల నుంచి కాస్తా రిలాక్సేషన్ గా ఉంటుందని అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైన్మెంట్ తో సాగే సబ్జెక్ట్ చేయాలని అనుకుంటున్న టైంలో మారుతి ఈ కథ చెప్పాడంట. కథ నచ్చడంతో వెంటనే ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్లు తెలుస్తోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని 100కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తోంది. ప్రభాస్ కూడా రెమ్యునరేషన్ తీసుకోకుండా ప్రాఫిట్ షేర్ కి ఒకే చెప్పి మూవీ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. మరి మారుతి ఎలాంటి సక్సెస్ ని ప్రభాస్ కి ఇస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.